


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 60 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 7 నవంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

## ఇండి కూటమికి రెబల్స్ దెబ్బ



**ముంబై :** నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు రెబల్స్ షాకిస్తున్నారు. అధికార మహాయుతికి చెందిన దాదాపు 50 మంది తిరుగుబాటు అభ్యర్థులు, అలాగే ప్రతిపక్ష మహా వికాస్ అఘాడికి చెందిన రెబల్స్ పోటీలో ఉన్నారు. రెబల్స్ నామినేషన్లను వెనక్కి తీసుకునేలా రెండు కూటములు ప్రయత్నిస్తున్నప్పటికీ **మిగతా 2లో..**

## సింగర్ శారదా సిన్హా కన్నుమూత



### దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ప్రధాని మోదీ

**బిహార్ :** ప్రఖ్యాత జానపద గాయని, పద్మభూషణ్ పురస్కారం గ్రహీత శారదా సిన్హా కన్నుమూశారు. ఆమె వయస్సు 72 సంవత్సరాలు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. కేన్సర్‌కు చికిత్స తీసుకుంటోన్నారు. కిందటి నెల 25వ తేదీన ఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలో అడ్మిట్ అయ్యారు. ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. బిహార్‌కు చెందిన గాయని శారదా సిన్హా, ఛత్ పూజలకు సంబంధించిన **మిగతా 2లో..**

## "ట్రంప్" స్వింగ్ విక్టరీ - తొలి హెచ్చరిక !

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ అనూహ్య విజయం సాధించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా గెలుపొందారు. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో కమలా హరీస్ పైన విజయం సాధించారు. ఫలితాల పైన ట్రంప్ హర్షం వ్యక్తం చేసారు. అమెరికా ప్రజలు పవర్ ఫుల్ తీర్పు ఇచ్చారన్నారు. తనకు **మిగతా 2లో..**



### శ్రీవారి భక్తులకు టీటీడీ
## కొత్త ఛైర్మన్ సూచన



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్‌గా బీ రాజగోపాల నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు కొందరు పాలక మండలి సభ్యులూ ప్రమాణం చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం బంగారు వాకిలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి జే శ్యామలరావు వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం తిరుమల అన్నమయ్య భవన్‌లో విలేకరుల సమావేశాన్ని **మిగతా 2లో..**

### ద్వారపూడి- 3 రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం






# భూమి కబ్జా చేస్తే 10 ఏళ్ళు శిక్ష

### ఏపీ కేబినెట్‌లో కీలక నిర్ణయాలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ భేటీ అనంతరం.. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియా సమావేశంలో వెల్లడించారు. వైసీపీ **మిగతా 2లో..**

### అమిత్ షాతో పవన్
## ప్రత్యేక చర్చలు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత చోటు చేసుకుంటూ వస్తోన్న పరిణామాలు అనూహ్య మలుపులు తిరిగేలా కనిపిస్తోన్నాయి. ప్రత్యేకించి- శాంతిభద్రతల వ్యవహారం అటు జాతీయస్థాయిలోనూ చర్చనీయాంశమౌతోంది **మిగతా 2లో..**

### పట్టభద్రుల ఓటర్ నమోదులో అనూహ్య స్పందన




## సోసోవిజన్ షో రూంలను ముట్టడిస్తాం

### రాధా రంగ సాయి సంఘం అధ్యక్షుడు బాలాజీ



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** కూల్ జోన్ షాపు ఓనర్ సాయి గణేష్ ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు తెలియచేయుటకు సాయి గణేష్ కుటుంబ సభ్యులు తో రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె బాలాజీ ఆధ్వర్యంలో బుధ వారం డైమండ్ పార్క్ వద్ద ఉన్న కూల్ జోన్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. విశాఖలో సో సో విజన్ వాళ్ళు చెప్పినట్టే మేము వినాలి అన్నట్టుగా ఉంటుంది. రెండేళ్లు లో సెటిల్ మెంట్ చెయ్యలి. పవన్ కల్యాణ్ పిల్లలకు జీవితాతంతం బతుకు తెరువు భరోసా ఇచ్చేలా చూడాలి. గణేష్ భార్య కొవ్వూరు విజయ కుమారీ మాట్లాడుతూ, తమ కుటుంబం అన్యాయం అయిపోయింది అన్నారు. బాలాజీ మాట్లాడుతూ, కొవ్వూరు గణేష్ ఏసి టెక్నీషియన్ గా జీవితం ప్రారంభించి 14 స్టోర్లు ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగారు అని గుర్తు చేశారు. డీలర్స్ ద్వారా ఇబ్బందులకు గురి చేశారు. సోనో విజన్ ప్రకటనలో తప్పులు వున్నాయి. సిఎం చంద్ర బాబు నాయుడు, పవన్ కల్యాణ్ న్యాయం చేయాలి అని కోరారు. గణేష్ ను కాపు నా కొడకా... అని సో నో విజన్ ఎం.డి.భాస్కర్ మూర్తి దూషించారు అన్నారు. కాపు సంఘాల సత్తా చూపుతాం అని, రాష్ట్ర వ్యాప్తంగా సోనో విజన్ షో రూంలను కాపు సంఘాలు ముట్టడిస్తాయి **మిగతా 2లో..**

### వైఎస్ జగన్మోహన్‌కు
## ఏపీ హైకోర్టు షాక్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. పార్టీ ఫిరాయించిన శాసన మండలి సభ్యుడు ఇందుకూరి రఘురాజుపై పడిన అనర్హత వేటును ఏపీ హైకోర్టు కొట్టివేసింది. అది చట్ట విరుద్ధమైనదంటూ తేల్చింది. వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై గతంలో శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. రఘురాజు భార్య తెలుగుదేశం పార్టీలో చేరడం, ఆయన ఆ పార్టీకి అనుబంధంగా కొనసాగుతున్న నేపథ్యంలో **మిగతా 2లో..**

### పాత పద్ధతిలోనే
## ఫీజు రీఎంబర్స్‌మెంట్

### నారా లోకేష్ సంచలన ప్రకటన



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. మరో హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. దీనికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికకు తుది రూపాన్ని దిద్దుతోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం సామాజిక భద్రత పింఛన్ల మొత్తాన్ని 4,000 రూపాయలకు పెంచడం ద్వారా తొలి హామీని అమలులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ఏర్పాటు కార్యక్రమాన్ని పునః ప్రారంభించింది. నామమాత్రపు ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందజేస్తోంది. మరో హామీ- సంవత్సరానికి మూడు ఎల్పీజీ వంటగ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చింది చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం. దీపావళి పండగ రోజును పురస్కరించుకుని శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో చంద్రబాబు స్వయంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. తాజాగా మరో పథకం అమలు చేయడంపై దృష్టి సారించింది చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం. ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేయడంపై మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఓ ప్రకటన చేశారు. ఎప్పటి నుంచి అమలు చేస్తామనే విషయాన్ని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం అంటే 2024- 2025 నుంచి ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను **మిగతా 2లో..**

### బడుగువానిలంక అనధికార ఇసుక ర్యాంపులో
## రాత్రులు కూడా ఆగని తవ్వకాలు



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం బడుగువానిలంక అనధికార ఇసుక ర్యాంపులో గత 15 రోజులుగా నిరంతరాయంగా ఇసుక తవ్వకాలు సాగుతున్నాయి. బుధవారం రాత్రి 8 గంటలైనా ట్రాక్టర్ల పై ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయి. బుధవారం బడుగువానిలంక గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగినా ఇటువంటి పత్రాలు లేకుండా జరుగుచున్న ఈ అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖ చూడకపోవటం **మిగతా 2లో..**

## తిరుమల లడ్డూ వివాదంపై సిట్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై బిగ్ అప్డేట్ వచ్చింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ ప్రారంభించింది. ఈ సిట్‌లో సభ్యులుగా సీబీఐ నుంచి ఎస్పీ వీరేష్ ప్రభు (హైదరాబాద్‌లో ఏజెన్సీ జాయింట్ డైరెక్టర్), మురళీ రంభ (విశాఖపట్నంలోని సీబీఐ ఎస్పీ)లను నియమించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ్ త్రిపాఠి, గోపీనాథ్ జెట్టి (డీఐజీ, విశాఖపట్నం రేంజ్)లను సిట్ సభ్యులుగా నియమించింది. అయితే ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ **మిగతా 2లో..**

## ఎడిటర్ వాయిస్

# భారాల మోత!

ప్రజల నెత్తిన మరో రూ.12 వేల కోట్ల ట్రూ అప్ చార్జీల భారం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించటం దారుణం. ఇంధన ఛార్జీల సర్దుబాటు పేరుతో ఇప్పటికే రూ.6 వేల కోట్ల భారం వేసిన కూటమి సర్కారు ఆ పిడుగు తలపై ఉండగానే, మరోకసారి అంతకు రెట్టింపు విద్యుత్ భారంతో ఉరుముతోంది. ఈ రెండు భారాలూ ఏకమైతే, విద్యుత్ వినియోగదారులపై అసలు కన్నా అదనపు భారమే ఎక్కువై, నెలవారీ బిల్లులు తడిసి మోపెడవుతాయి. అటు కేంద్ర ప్రభుత్వపు పెట్రో భారాలతో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతుండగా, దీనికి ఇప్పుడు కరెంటు భారాలు కూడా తోడవుతాయి. ద్రవ్యోల్బణం ధాటికి విలవిల్లాడుతున్న సామాన్యుల బతుకులపై అర్థంపర్థం లేని సర్దుపోటు ఛార్జీలు బనాయించటం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టే అవుతుంది! తాము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి విద్యుత్ భారం కూడా వేయబోమని ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పిన మాటలకు భిన్నంగా ఇప్పుడు జరుగుతోంది. విద్యుత్ భారాలను పెంచటం అంటే- ప్రజల దైనందిన జీవన స్థితిగతులను మరింత దుర్భరం చేయటమేనన్న ఇంగితాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తెరగాలి. గతంలో ఎప్పుడో వాడిన విద్యుత్‌కు సర్దుబాటు ఛార్జీలు అంటూ ఆ తరువాతి కాలంలో అదనపు వసూళ్లకు పాల్పడడం ఒక అడ్డగోలు విధానం. పంపిణీ సంస్థలు పదే పదే ఇదే విధంగా అనంతర భారాలను వినియోగదారుల మీద రుద్దుతున్నాయి. గత నెలలోనే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) రూ.6072 కోట్ల సర్దుబాటు మొత్తాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేయటానికి పంపిణీ సంస్థలకు అనుమతినిచ్చింది. ఈ భారం డిసెంబరులో వచ్చే నవంబరు నెల కరెంటు బిల్లుల్లో పడనుంది. ఇదిలా ఉండగానే- విద్యుత్ పంపిణీ సంస్థలు 2023 %-% 24 సంవత్సరానికి విద్యుత్, ఇంధన కొనుగోలు ఖర్చులో సర్దుబాటు కోసమని చెబుతూ, రూ.11,826 కోట్ల భారాన్ని ప్రతిపాదించాయి. ఇందులో రూ.3500 కోట్ల మొత్తాన్ని డిస్కంలు ఇప్పటికే వినియోగదారుల నుంచి అదనపు ఛార్జీల పేరిట వసూలు చేశాయి. మిగతా సొమ్మును వసూలు చేయటానికి తాజాగా ఇఆర్‌సి అనుమతిని కోరాయి. ఆమోదం లభిస్తే జనవరిలోనో, ఆ తరువాతనో వచ్చే బిల్లుల్లో ఈ అదనపు భారం పడుతుంది. దీనివల్ల యూనిట్ కనీస ధర వచ్చే కొత్త బిల్లుల్లో రూ.3ల వరకూ మోగుతోంది. డిస్కంలకు పంపిణీ, ఇతర రూపాల్లో ఇంత మేర నష్టాలు ఎందుకు వస్తున్నాయి? ప్రభుత్వ విద్యుత్ ఉత్పాదక సంస్థల నుంచి కాక ప్రయివేటుగా కొనటం వల్లనే ఇంతింత వ్యత్యాసాలు వస్తున్నాయా? వినియోగ కాలానికి, మదింపు సమయానికి మధ్య అంచనాల్లో, ధరల్లో భారీ తేడా ఎందుకు ఉత్పన్నమవుతోంది? ఇత్యాది సందేహాలన్నింటికీ సమాధానాలు రావాల్సి ఉంది. కానీ, డిస్కంలు భారాలను వల్లించి, వడ్డించటం తప్ప కారణాల విశ్లేషణ జోలికి పోవటం లేదు. ప్రజల మీద ఎడాపెడా భారాలు వేస్తున్నప్పుడు దానికి గల నిర్దిష్ట పరిస్థితులేమిటో కూడా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రయివేటు కంపెనీల లాభాల కోసమే ఇదంతా జరుగుతుందా? అన్నది తేల్చాలి. ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేసి, వాటి నుంచి విద్యుత్ కొనుగోలు చేయటం ద్వారా ప్రయివేటు కంపెనీలకు ముకుతాడు వేయాలి. అలాంటి ఆచరణకు ఎప్పుడో తిలోదకాలు ఇచ్చిన పాలకులు మార్కెట్టు ఇష్టారీతికి వినియోగదారులకు బలి చేయటం దారుణం. తప్పుడు విధానాలు, అవినీతి, అధిక భారాలను మోపే ఒప్పందాలూ, ఓపెన్ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లూ %% ప్రజలపై పెను భారాలుగా పరిణమిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సమీక్షించి, విధానపరమైన లోపాలను చక్కదిద్దాలి. పంపిణీలో జరుగుతున్న అన్ని రకాల లోపాలనూ అదుపుచేయాలి. ఈలోగా డిస్కంలు కోరీకోరగానే అదనపు భారాలను ప్రజల మీదికి బదలాయించకుండా ప్రభుత్వమే భరించాలి. 'తాత కతికిన దానిని మనవడి వద్ద పితికే' మోసకారి ట్రూఅప్ ఛార్జీల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి. నెల వ్యవధిలోనే జనం నెత్తి మీద వేయటానికి సిద్ధం చేసిన రూ.18 వేల కోట్ల భారాన్ని ఉపసంహరించుకోవాలి. నిజ వేతనాలు తగ్గిపోయి, నిత్యావసరాల ధరలు పెచ్చు పెరిగిపోయి, నానా ఇబ్బందులూ పడుతున్న ప్రజానీకంపై పెనుభారాలు మోపటం సమంజసం కాదు. ఈ భారాలన్నీ గత ప్రభుత్వపు వైఫల్యాలేనంటూ సమర్థించుకోవటం కూడా జన సమ్మతం కాదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ఇండి కూటమికి రెబల్స్ దెబ్బ

ఫలితం లేకుండా పోయింది. ఈ తిరుగుబాటుదారులలో, 26 మంది మహాయుతికి చెందినవారు ఉండగా, ఇండియా కూటమి నుంచి 18 మంది రెబల్స్ ఉన్నారు. బీజేపీ, ఏక్ నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ కలిలి మహాయుతి కూటమిగా ఉండగా. కాంగ్రెస్, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన కలిసి మహా వికాస్ కూటమిగా మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. పలు రాష్ట్రాల్లో రెబల్స్ కారణంగా పార్టీల విజయావకాశాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. కాగా, 13 మంది బీజేపీ రెబల్స్.. ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీలకు వ్యతిరేకంగా బరిలో దిగుతున్నారు. 12 మంది షిండే పార్టీ రెబల్స్ అధికార పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేస్తున్నారు. ఎన్సీపీ నుంచి ఒకరు రెబల్ గా పోటీలో ఉంటున్నారు. సమీర్ భుజ్‌బల్ తాజాగా ఆ పార్టీని వీడారు. మహా వికాస్ అఘాడీ కూటమి నుంచి కూడా 18 మంది రెబల్స్ బరిలో దిగుతుండటం గమనార్హం.

స్నేహపూర్వక పోటీలు - 4 : మహారాష్ట్రలోని మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గానూ బీజేపీ నుంచి 152 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు బరిలో దిగుతున్నారు. షిండే శివసేన నుంచి 78 మంది అభ్యర్థులు, ఎన్సీపీ నుంచి 52 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. మరోవైపు, మహా వికాస్ అఘాడీలో 104 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తుండగా.. ఉద్ధవ్ థాక్రే శివసేన నుంచి 94 మంది, శరద్ పవార్ ఎన్సీపీ నుంచి 87 మంది పోటీలో దిగుతున్నారు.

## సింగర్ శారదా సిన్హా కన్నుమూత

వందల పాటలు పాడారు. బిహార్ కోకిలగా గుర్తింపు పొందారు. ఆమె పాడిన జానపద గీతాలు ప్రతి వేడుకల్లోనూ వినిపిస్తూ ఉంటాయి. పలు భోజ్‌పురి సినిమాల్లోనూ పాటలు పారు. మైథిలీ, భోజ్‌పురి పాటలకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తీసుకొచ్చారు. ఆమె చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం మూడో అత్యుత్తమ పౌర పురస్కారం పద్మ భూషణ్ పురస్కారాన్ని అందించి గౌరవించింది. 2017లో శారదా సిన్హా క్యాన్సర్ బారిన పడ్డారు. మ్యెలోమాకు గురయ్యారు. బోన్ మ్యారోకు సంబంధించిన కేన్సర్ ఇది. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కిందటి నెల 25వ తేదీన ఢిల్లీలోని ఎయిమ్స్ అంకాలజీ విభాగంలో అడ్మిట్ అయ్యారు. వెంటిలేటర్‌పై చికిత్స తీసుకున్నారు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఆమెకు అత్యాధునిక వైద్యాన్ని అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి సంతాపం తెలిపారు. శారదా సిన్హా మరణవార్త తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని అన్నారు. మైథిలీ, భోజ్‌పురి భాషల్లో ఎన్నో సంవత్సరాలుగా వందల పాటలు పాడారని గుర్తు చేసుకున్నారు. ఛత్ పూజల పాటలతో ఆమె చిరస్మరణీయంగా మిగిలిపోయారని పేర్కొన్నారు. శారదా సిన్హా మృతి పట్ల కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, శర్బానంద సొనొవాల్, ముఖ్యమంత్రులు నితీష్ కుమార్, యోగి ఆదిత్యనాథ్, మోహన్ చరణ్ మాఝీ, హిమంత బిశ్వ శర్మ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ ఎంపీ మనోజ్ తివారి, ఆ పార్టీ నేత సయ్యద్ షానవాజ్ హుస్సేన్ తదితరులు సంతాపం తెలిపారు.

## "ట్రంప్" స్వింగ్ విక్టరీ - తొలి హెచ్చరిక !

మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలిపారు. సరిహద్దుల మూసివేత పైన కీలక వ్యాఖ్యలు చేసారు. ఎవరైనా చట్టబద్దంగానే దేశంలోకి రావాలని తేల్చి చెప్పారు. ఎలాన్ మస్క్ ను ప్రశంసలతో ముంచెత్తారు. తొలి ప్రసంగంలో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించారు. తన కోసం పని చేసిన మద్దతు దారులను ఉద్దేశించి ట్రంప్ ప్రసగించారు. ఎవరూ ఊహించని విజయాన్ని అందుకున్నాం అని చెప్పుకొచ్చారు. అమెరికా ప్రజలు గొప్ప విజయాన్ని అందించారన్నారు. అమెరికా ప్రజల కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. అమెరికాకు స్వర్ణ యుగం తీసుకొస్తానని ట్రంప్ ప్రకటించారు. 270 ఎలక్టోరల్ ఓట్లు సాధించిన తరువాత ట్రంప్ తన మద్దతు దారులతో ఉద్వేగ పూరిత ప్రసంగం చేసారు. పలు హామీలు ఇచ్చారు. దేశ భద్రత..వలసలు.. చొరబాట్ల పైన తన వైఖరి స్పష్టం చేసారు. అమెరికాకు భవిష్యత్ స్వర్ణ యుగంగా మారుస్తానని మాట ఇచ్చారు. ట్రంప్ మేజిక్ తో స్వింగ్ స్టేట్స్ లో ట్రంప్ హవా కొనసాగింది. అధ్యక్షుడిని ఖరారు చేసే స్వింగ్ స్టేట్స్ లో ట్రంప్ తొలి నుంచి ఆధిక్యత కొనసాగించారు. ఒక దశలో కమలా సైతం దూకుడు పెంచారు. ఇద్దరి మధ్య ఓట్ల శాతం హోరా హోరీగా మారింది. కానీ, అందరి అంచనాలను తల కిందులు చేస్తూ రిపబ్లికన్ల పట్టు ఉన్న రాష్ట్రాల్లో గతం కంటే ఎక్కవ ఓట్లు ట్రంప్ సాధించారు. ట్రంప్ తో నిర్వించిన సమావేశంలో కెనడీ జూనియర్, మాస్క్ తో సహా పలువురు మద్దతు దారులు హాజరు అయ్యారు. స్వింగ్ స్టేట్స్ లో ట్రంప్ మేజిక్ పని చేసింది. ఆరు రాష్ట్రాల్లో ట్రంప్ గెలుపొందారు. అమెరికా ప్రజల కోసం అమెరికన్ సెనెట్‌లో 100 స్థానాలకు గాను ప్రస్తుతం రిపబ్లికన్ పార్టీ 51, డెమోక్రటిక్ పార్టీ 42 స్థానాలను కైవసం చేసుకున్నాయి. మరో 7 స్థానాల ఫలితాలు రావాల్సి ఉంది. ఇక్కడ మెజార్టీ సీట్లను రిపబ్లికన్ పార్టీ సాధించడంతో సెనెట్ లో పూర్తి ఆధిక్యత సాధించారు. నార్తర్న్ వర్జీనియా పదో కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి భారత అమెరికన్, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి సుహాస్ సుబ్రహ్మణ్యం గెలుపొందారు. ఒబామా హయాంలో ఆయన సాంకేతిక విధాన సలహాదారుగా పని చేశారు. ఇల్లినోయీ రాష్ట్రాన్ని డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ దక్కించుకున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలవటంతో రిపబ్లికన్స్ ఖుషీ అవుతున్నారు. జనవరి 20న 67వ అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు.

## కొత్త చైర్మన్ సూచన

నిర్వహించారు బీఆర్ నాయుడు. తన ప్రాధాన్యతల గురించి వివరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, లక్షలాది మంది భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలను కల్పిస్తానని అన్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ పడబోమని చెప్పారు. శ్రీవారి భక్తులకు సేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన ధన్యవాదాలను తెలియజేశారు. తాను చిన్నప్పటి నుంచే ప్రతి సంవత్సరం శ్రీవేంకటేశ్వర స్వామిని కాలినడకన వచ్చి దర్శించుకునేవాడినని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సేవ చేసుకునే అరుదైన అవకాశాన్ని శ్రీవారు ప్రసాదించారని, ఇది తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. భక్తులకు సేవ చేసే విషయంలో మీడియాతో పాటు ప్రతి ఒక్కరూ సహకరించాలని బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ఆదేశాల మేరకు కిందటి నెలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించారని అధికారులకు అభినందించారు. తిరుమల పవిత్రతను కాపాడటం, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించడంలో అధికారులు సమష్టి కృషిని కొనసాగించాలని ఆకాంక్షించారు. అంతకుముందు టీటీడీ సీనియర్ అధికారులందరితో బీఆర్ నాయుడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై ఈఓ జే శ్యామలరావు పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు. తిరుమల ఆలయం, స్థానిక దేవాలయాలు, అన్నప్రసాదం, విజిలెన్స్, ఆరోగ్యం, రవాణా, ఐటి, గోశాల, ఉద్యానవనం, అటవీ శాఖ, విద్యాసంస్థలు ప్రాముఖ్యతను వివరించారు.

## 10 ఏళ్ళ శిక్ష

పాలనలో గత ఐదేళ్ల కాలంలో ఏపీలో భూ ఆక్రమణలు ఎక్కువగా జరిగాయన్న మంత్రి పార్థసారథి. ఈ నేపథ్యంలోనే ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 1982 ను రిపీల్ చేసి కొత్త చట్టం తీసుకు రావడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. పాత చట్టం నగరీకరణ చెందుతున్న ప్రాంతాలకే పరిమితమై ఉండేదన్న మంత్రి.. శిక్షలు కూడా తక్కువగా ఉండేవన్నారు. ఐదేళ్ల నుంచి ఆరేళ్ల జైలు శిక్ష మాత్రమే ఉండేదన్న మంత్రి.. కొత్తగా తీసుకు రానున్న చట్టం ప్రకారం భూ ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడితే 10 నుంచీ 14 సంవత్సరాల జైలు పడుతుందని హెచ్చరించారు. కొత్త చట్టం అమలుకు ప్రత్యేక కోర్టులు కూడా వస్తాయన్నారు. మంత్రివర్గ సమావేశంలో ఏపీ డ్రోన్ పాలసీకి ఆమోదం తెలిపినట్లు మంత్రి వెల్లడించారు రూ.1000 కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పాలసీ రూపొందించినట్లు చెప్పారు. డ్రోన్ రంగంలో 40 వేల ఉద్యోగాల కల్పన, రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రపంచ డ్రోన్ డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్.. డ్రోన్ హబ్‌గా ఓర్వకల్లును తీర్చిదిద్దుతామన్న మంత్రి పార్థసారథి.. ఇందులో భాగంగా 300 ఎకరాల్లో డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్అండ్‌డీ ఫెసిలిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే 25 వేల మందికి డ్రోన్ పైలట్లుగా శిక్షణ అందిస్తామని వివరించారు. రాష్ట్రంలో 20 రిమోట్ పైలట్ ట్రైనింగ్ కేంద్రాలు, 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని.. డ్రోన్ రంగంలో పరిశోధన చేసే విద్యాసంస్థలకు రూ.20 లక్షల ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఏపీ జీఎస్టీ 2024 చట్ట సవరణ, 2014-18 మధ్య నీరు, చెట్టు పెండింగ్ బకాయిల చెల్లింపునకు కూడా ఏపీ కేబినెట్ పచ్చజెండా ఊపింది. అలాగే ఎక్సైజ్ చట్ట సవరణ ముసాయిదాకు ఆమోదం తెలిపారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ లక్ష్యాల సాధనకు, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు కూడా ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి పరిధిని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

## ప్రత్యేక చర్చలు

చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు చోటు చేసుకుంటోన్న విషయం తెలిసిందే. నంద్యాల, తిరుపతి, శ్రీకాకుళం, కడప, కాకినాడ.. వంటి పలు జిల్లాల్లో హత్యా చార ఉదంతాలు జరిగాయి. ఈ పరిణా మాలపై చంద్రబాబు కూటమి కీలక భాగస్వామ్య పార్టీ జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం తీవ్ర అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. శాంతిభద్రతలను కాపాడ టంలో విఫలం అయ్యామనే అభిప్రాయం ప్రజల్లో నెలకొని ఉందని, తాను హోం శాఖ తీసుకుంటే పరిస్థితులు వేరుగా ఉంటాయనీ వ్యాఖ్యానించారు. ఇదే అంశం అటు మంత్రివర్గ సమావేశంలోనూ ప్రస్తావనకు వచ్చినట్లు చెబుతున్నారు. హోం మంత్రిత్వ శాఖ పనితీరుపై పవన్ కల్యాణ్ బాహటంగా చేసిన వ్యాఖ్యలు, దాని తరువాత చోటు చేసుకున్న పరిణామాలపై మంత్రులు చర్చించారని, బాహటంగా విమర్శలు చేయడం సరికాదని సీనియర్లు అభిప్రాయపడినట్లు చెబుతున్నారు. దీనిపై పవన్ కల్యాణ్ వివరణ ఇచ్చుకున్నారని సమాచారం. కూటమి ప్రభుత్వాన్ని కించపరిచేలా వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో వేస్తోన్న పోస్టులపై పట్టీ పట్టనట్టు వ్యవహరించడం మంచిది కాదని, గత ప్రభుత్వంలో పని చేసిన కొందరు అధికారులు ఇప్పుడు కూడా కీలక హోదాల్లో ఉంటోన్నారని పేర్కొన్నట్లు చెబుతున్నారు. సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులను తప్పుపట్టడంలో భాగంగా తాను కొంతమేర ఘాటుగా స్పందించాల్సి వచ్చిందని పవన్ కల్యాణ్ వివరణ ఇచ్చారని అంటు న్నారు. హోం మంత్రిత్వ శాఖలో కొందరు ఉన్నతాధికారులు పనితీరుపై అసహనం వ్యక్తం చేసిన కొద్దిరోజుల్లోనే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో పవన్ భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మంత్రివర్గ భేటీ ముగిసిన వెంటనే పవన్ కల్యాణ్ హస్తినకు బయలుదేరి వెళ్లారు. కొద్దిసేపటి కిందటే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చోటు చేసుకుంటోన్న పరిణా మాలు, తాజా రాజకీయ అంశాల గురించి పవన్ కల్యాణ్ వివరించారని అంటున్నారు.

## సోసోవిజన్ షో రూంలను

అని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సోనో విజన్ షోరూంను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇద్దరు కుమార్తెలు భవిష్యత్ దృష్ట్యా గణేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. పోలీసులు వారితో కుమ్మక్కయి పోయారు, పోలీసులు ఎంతకూ అమ్ముడు పోయారు అని ప్రశ్నించారు. భాస్కర్ మూర్తి వేధింపులతో ఇంకెందరు గణేష్ లు చనిపోయారు అన్నది బయట పడాలి అన్నారు. చనిపోయే ముందు గణేష్ తీసుకున్న వీడియో పోలీసులు ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. కూల్ పాయింట్ సిబ్బంది మాట్లాడుతూ, తమ యజమాని గణేష్ తమను కూడా కుటుంబ సభ్యులు గానే చూసుకునేవారు అన్నారు. సోనో విజన్ ఎం డి భాస్కర్ మూర్తి వేధింపులు వల్లనే గణేష్ చనిపోయారు అని విచారం వ్యక్తం చేశారు. పెద్ద కుమార్తె సరిత మాట్లాడుతూ, ఐదేళ్లుగా తాను పడుతున్న ఇబ్బందులు గురించి చెబుతున్నారు. ఇంతలోనే ఇలా అవుతుంది అని ఊహించలేదు. నాన్న పవన్ కల్యాణ్ వీరాభిమాని అన్నారు. మీరే న్యాయం చేయల ని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులు సహా కొంత మంది సిబ్బంది రోడ్డు మీద బై టాయించారు. దీంతో పోలీసులు, గణేష్ కుటుంబ సభ్యులు మధ్య వాగ్వాదం జరిగింది. కొంత సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. ద్వారకా పోలీసులు ఆందోళన కారులకు అదుపులోకి తీసుకున్నారు. కూల్ పాయింట్ సిబ్బంది మాట్లాడుతూ, తమ యజమాని గణేష్ తమను కూడా స్వంత కుటుంబ సభ్యులు మాదిరిగా చూసుకునేవారు అన్నారు. నాలుగవ పట్టణ సీ ఐ ఎస్.విజయ కుమార్ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఏపీ హైకోర్టు షాక్

ఫిరాయింపుల నిరోధక చట్టం కింద మండలి ఛైర్మన్ ఈ చర్య తీసుకున్నారు. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు రఘురాజు. ఎలాంటి వివరణ కోరకుండా, షోకాజ్ నోటీస్ జారీ చేయకుండా శాసన మండలి ఛైర్మన్ ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని పిటీషన్‌లో పొందుపరిచారు. తాను ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఉల్లంఘించలేదని అన్నారు. ఒక పార్టీ నుంచి చట్టసభకు ఎన్నికైన సభ్యుడు మరో పార్టీలో చేరితేనే ఫిరాయింపుల నిరోధక చట్టం వర్తిస్తుంది. ఆయన కుటుంబ సభ్యులు ఎవరైనా పార్టీ ఫిరాయించితే ఇది వర్తింపు కాదు. ఈ నిబంధన కింద రఘురాజుపై వేసిన వేటును ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఫలితంగా- మండలి సభ్యుడిగా పూర్తి కాలం పాటు అంటే 2027 నవంబర్ వరకూ కొనసాగడానికి వీలు కల్పించినట్టయింది. ఈ నేపథ్యంలో విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కోసం ఈసీ ఇదివరకే విడుదల నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను వైఎస్ఆర్సీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శంభంగి చిన అప్పల్నాయుడిని ఎంపిక చేసింది. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన కొన్ని గంటల్లోనే ఏపీ హైకోర్టు తీర్పు వెలువడటం చర్చనీయాంశమైంది. "వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లు వీరే- జగన్ తొలి అడుగు" ఇందుకూరి రఘురాజు పూర్తి కాలం పాటు కొనసాగానికి ఏపీ హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో- ఇక విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉండకపోవచ్చునే అంచనాలు ఉన్నాయి. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ఈ ఉప ఎన్నిక నోటిఫికేషన్‌ను ఈసీ రద్దు చేసే అవకాశాలు లేకపోలేదు.

## ఫీజు రీఎంబర్స్‌మెంట్

అమలు చేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని తన అధికారిక ఎక్స్ అకౌంట్ ద్వారా వెల్లడించారు. చాలామంది విద్యార్థులు తనను ట్యాగ్ చేస్తూ ఫీజు రీఎంబర్స్‌మెంట్, దానికి సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, వాటన్నింటినీ నోట్ చేసుకున్నానని నారా లోకేష్ అన్నారు. "పాత పద్ధతిలోనే ఈ మొత్తాన్ని విద్యార్థులు చదువుకుంటోన్న కళాశాలలు, విద్యాసంస్థల బ్యాంక్ అకౌంట్లకు నేరుగా బదిలీ చేస్తామని తెలిపారు. పాత విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు. కళాశాలకు బకాయి ఉన్న 3,500 కోట్ల రూపాయల మొత్తాన్ని దశలవారీగా విడుదల చేస్తామని నారా లోకేష్ అన్నారు. సర్టిఫికెట్లు ఇతర అవసరమైన డాక్యుమెంట్లను విద్యార్థులకు మంజూరు చేసే విషయంపై కళాశాలలతో కలిసి పని చేస్తామని, విద్యార్థుల సమస్యలను ముందుగానే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించడానికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు.

## రాత్రులు కూడా ఆగని తవ్వకాలు

వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బడుగువానిలంక అనధికార ర్యాంపులో ఒక్కొక్క ట్రాక్టర్కు 1000 రూపాయల నుండి 1500 వరకు వసూళ్లు చేస్తున్నారు. కాగా ట్రాక్టర్ ద్వారా ఇసుకను గ్రామాలకు తరలించి మూడు నుండి నాలుగు వేల రూపాయల వరకు బహిరంగంగా అమ్మకాలు సాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇసుకను ఖరీదైన వస్తువుగా మార్చి సామాన్యులకు అందుబాటులో లేకుండా చేశారంటూ నేటి పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. ప్రస్తుతం అక్రమ ఇసుక అమ్మకాలను ఏమనాలి....?

## తిరుమల లడ్డూ వివాదంపై సిట్

నుంచి సభ్యుడిని ప్రకటించాల్సి ఉంది. సీబీఐ డైరక్టర్ పర్యవేక్షణలో సిట్ బృందం విచారణ చేయనుంది. సిట్ నెయ్యి యొక్క కల్తీ రేటెడ్ నమూనాలపై ప్రయోగశాల నివేదికలను పరిశీలిస్తోంది. ఎఫ్ఎస్ఎస్ఎఐ సెంటర్ ఆఫ్ ఎనాలిసిస్ అండ్ లెర్నింగ్ ఇన్ లైవ్‌స్టాక్ అండ్ ఫుడ్ నుండి జూలై నాటి ల్యాబ్ నివేదికలను సిట్ పరిశీలించినట్లు తెలుస్తోంది. గ్రౌండ్ లెవల్ విచారణ కోసం ఈ బృందం త్వరలో తిరుమలకు వచ్చే అవకాశం ఉంది. సిట్‌లో భాగమైన సీబీఐ అధికారులు ఎస్ వీరేష్ ప్రభు (హైదరాబాద్‌లో ఏజెన్సీ జెటి డైరెక్టర్), మురళీ రంభ (విశాఖపట్నంలోని సిబిఐ ఎస్పీ). త్వరలో ఈ బృందం తిరుమలకు రానున్నారు. సుప్రీం కోర్టు అక్టోబర్ 4న ఇద్దరు సీబీఐ అధికారులు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు సీనియర్ పోలీసు అధికారులు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు చెందిన ఒక అధికారితో కూడిన ఐదుగురు సభ్యుల సిట్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ సిట్ టీమ్‌లో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం తరఫున ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సుప్రీం కోర్టు ధర్మాసనం సూచించింది. స్వతంత్ర సిట్ దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని.. తిరుమల శ్రీవారి కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పింది సుప్రీం కోర్టు.


**CHANGE OF NAME**

I, **GONEMADATALA VENKATA RAO**
S/o **TIRUPATHIRAO,**
D.No.2-133/1,
Near Venkateshwara Swamy Temple, Somidevarapalem,
H/o Mummidivaram Village & Mandal, Pin-533216
and it was mistakenly printed as
**GONEMADATALA VENKAT RAO**
in my old INDIAN PASSPORT.
Hereafter my actual name is
**GONEMADATALA VENKATA RAO**
for all transactions.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ


గురువారం / నవంబర్/7/2024

3

www.viswamvoice.com


### కాకినాడ లయన్స్ క్లబ్ సహస్ర "చైల్డ్ హెల్త్ 2కే రన్/వాక్ గోడ పత్రికను

## ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్




**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత దేశంలో ప్రతీ ఏటా 50 వేలమందికి పైగా చిన్నారులు ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడు తున్నారని, చాలామందికి క్యాన్సర్ యొక్క తీవ్రత, సరైన అవగాహన లేకపోవడంతో ఎంతోమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. చిన్నారుల్లో క్యాన్సర్ పై అవగాహన కల్పించే లక్ష్యంతో కాకినాడ లయన్స్ క్లబ్ సహస్ర "చైల్డ్ హెల్త్ 2, రన్/వాక్" పేరుతో నిర్వహించినున్న చైల్డ్ హుడ్ క్యాన్సర్ కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన గోడ పత్రికను బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ చిన్నారులు క్యాన్సర్ వ్యాదిపై అవగాహన కల్పించేందుకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 10న ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల మరియు క్యాన్సర్ పై అవగాహన పెంచేందుకు ఈ రకమైన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రజారోగ్యం మరియు శ్రేయస్సు కోసం ఇటువంటి కార్యక్రమాలు ఉపయుక్తమని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ లయన్స్ క్లబ్ సహస్ర తరపున కృషి చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ రేవంత్ కొప్పిశెట్టి, ట్రెజరర్ శ్రీకృష్ణ పురాణపండ, మణికంఠ, రేవంత్ రాజ్, లక్ష్మీ ప్రసన్న, మోనికా, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాల్గొన్న

## కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్




**కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** అమెరికాలో న్యూయార్క్ నందు జరుగుతున్న 79వ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన యువ ఎంపీలను సమితి ప్రతినిధులు ఆహ్వానిస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జరగనున్న 79వ సమావేశాలకు భారతదేశం నుండి 9 మంది ఎంపీలను ఆహ్వానించగా, అందులో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు అవకాశం దక్కింది, అలాగే ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన మొట్టమొదటి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. గడిచిన ఎన్నికల్లో కాకినాడ నుండి భారీ మెజారిటీతో ఎన్నికైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దక్షిణ భారతదేశం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలలో పిన్న వయస్కుడు. ప్రతిష్టాత్మక ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొనడం గర్వంగా ఉందని, సమావేశాల్లో పాల్గొంటున్న మేధావుల సూచనలు, సలహాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రాజకీయంగా అన్ని విధాల ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

### సంక్షేమ హాస్టల్స్

## నూతన భవనాలు నిర్మించాలి

**జీవో 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ అమలు చెయ్యాలి**

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి**

**సబ్ కలెక్టరేట్ వద్ద ఎస్.ఎఫ్.ఐ ధర్నాలో పిడిఎఫ్ ఎం.ఎల్.సి : ఇళ్ల వెంకటేశ్వరరావు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగం లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అలాగే స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాజమండ్రి సబ్ కలెక్టరేట్ వద్ద 1000 మంది విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పిడిఎఫ్ ఎమ్.ఎల్.సి ఇళ్ల వెంకటేశ్వరరావు మద్దతు తెలియజేసి ఈ సమస్యలను శాసనమండలిలో తెలియజేస్తానని ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగులో ఉన్న రూ. 3480 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ అమలు చేయాలని, యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై.భాస్కర్, ఎన్. రాజా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అలాగే ఈ జిల్లాలో ప్రధానంగా సంక్షేమ హాస్టల్స్ లో ఎక్కువ మంది విద్యార్థులు వుంటున్నారు హాస్టల్స్ సరిపోని పరిస్థితి రూమ్ కి 20 మంది ఉండాల్సింది 45 మంది వుంటున్నారు. కావున అదనంగా అబ్బాయిలకు, అమ్మాయిలకు 4 నూతన హాస్టల్స్ నిర్మించాలని, ఎస్.టి హాస్టల్ – 2 అద్దె భవనంలో నడుస్తుంది వెంటనే నూతన భవనం నిర్మించాలని అలాగే ఆర్ట్స్ కళాశాలలో తరగతి గదులు నిర్మించి తక్షణమే రెండు పూట్లా క్లాసులు నిర్వహించేలా చూడాలని, కందుకూరి ఆస్థులను తక్షణం ప్రభుత్వం తీసుకోవాలని, కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాల లో డిగ్రీ, ఇంటర్ వేరు వేరుగా నడపాలని ఇంటర్ కి నూతనంగా ప్రిన్సిపాల్ ని ఏర్పాటు చేయాలని, రంగంపేట మండలంలో డిగ్రీ కళాశాల నిర్మించాలని, రైల్వే గూట్స్ దగ్గర ఉన్న జూనియర్ కళాశాలలో ఓకేషనల్ కళాశాలను వేరు చేసి నూతంగా కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ నాయకులు కోరుకొండ చిరంజీవి మద్దతు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి, కనక, సాహితి ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, మణికంఠ, మౌళి విద్యార్థులు పాల్గొన్నారు.




### ద్వారపూడి- 3 రైతు సేవా కేంద్రం నందు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం... కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ టి నిషాంతి**



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట నవంబర్ 6: 2024-25 ఖరీఫ్ సీజన్లో ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తు లకు అమ్ముకొని మోస పోకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీసం మద్దతు ధరలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రైతులకు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని ద్వారపూడి- 3 రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా బుధవారం (నేటి) నుండి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ ధాన్యం కొను గోలులో విధి విధానాల మేరకు రైతులకు కొనుగోలు సమయంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుం డా తగిన సహకారం అంది స్తామని తెలిపారు. రైతు తనకు నచ్చిన మిల్లును ఎంచుకునే అవకాశం ప్రస్తుత సీజన్లో కల్పించడం జరిగిందన్నారు రైతుకు రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ ఇచ్చే విధంగా చర్యలు గైకొన్నా మన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఆరుగాలం శ్రమించి పం డించిన రైతులు నష్టపో కూడదనే లక్ష్యంతో ధాన్యం సేకరణలో నాణ్యత ప్రమాణాలకు లోబడి వున్న ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించడం జరుగుతోంద న్నారు. ఇందుకు గాను కోనసీమ జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సేవ కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనే సంచులను, హమాలిలను, రవాణా వాహ నాలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. వీటిని రైతులే సమ కూర్చుకుంటే అందుక య్యే వ్యయాన్ని కూడా ప్రభు త్వమే నేరుగా రైతు ఖాతాల లో జమ చేస్తుందన్నారు. ఖరీఫ్ 2024-25 కనీస మద్దతు ధర కింద సాధారణ రకం క్వింటా దాన్యం రూ. 2300లు, 75 కేజీల ధా న్యానికి రూ.1725లు. గ్రేడ్ ఏ రకం క్వింటా ధాన్యానికి రూ.2320లు, 75 కేజీల ధాన్యానికి రూ.1740 లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. ధాన్యం కొనుగోలు చేసే సమయములో ప్రతి దశలోను రైతులు తమ మొబైల్ కి సందేశం పంపించడంతో పాటు ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించదలచిన తేది, సమయంతో కూడిన కూపన్ రైతుకు అందజేయ బడుతుం దన్నారు. నిర్దేశించిన తేదిన సాంకేతిక నిపుణుడు రైతు కల్లం వద్దకు వచ్చి ధాన్యం నమూనాలను సేకరించి, ప్రభుత్వస్త వారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను విశ్లేషించడం జరుగుతుంద న్నారు. నాణ్యత ప్రమాణాల కు లోబడి ఉన్నట్లయితే సదరు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నా రు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతు,నామిని నుంచి బయోమెట్రిక్ వేలి ముద్రలు తీసుకోవడం జరుగుతుందని, ధాన్యం వివరాలతో కూడిన రశీదు రైతుకు అందచేయ బడుతుందన్నారు. ఈ వివ రాలు అన్ని సమాచారం రూపంలో రైతు చరవాణికి సందేశం పంపబడుతుంద న్నారు. సేకరించిన ధాన్యాన్ని రైతు కోరిన రైస్ మిల్లుకు జీపీఎస్ తో కూడిన వాహనా లలో రవాణా చేయబడుతుం దన్నారు. సేకరించిన ధాన్యం యొక్క వివరాలు ఆన్లైన్లో నేరుగా రాష్ట్ర ప్రధాన కార్యాల యానికి పంపబడుతుందని అక్కడ నుంచే రైతు ఆధార్కు లింక్ అయిన బ్యాంకు ఖాతా కు నేరుగా 48 గంటలలో సొమ్ము జమ చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, ఆర్డిఓ డి అఖిల జిల్లా వ్యవసాయ అధికారి.వి బోసుబాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు డీఎస్ఓ ఉదయభాస్కర్, మార్కెటింగ్ శాఖ ఏడి కె విశా లాక్షి, జిల్లా సహకార అధికారి మురళీ కృష్ణ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ

## సమన్వయకర్తగా నీరుకొండ



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమించి నందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి మాజీ కేంద్ర మంత్రివర్యులు మల్లిపూడి మంగపతి పల్లం రాజు , నీరుకొండ సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతోపాటు సహకరించిన మల్లిపూడి రాంబాబు, మాదేపల్లిసత్యానందరావులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ ఇచ్చిన బాధ్యతలను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గ పార్టీ క్యాడర్ తో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తగు ప్రణాళికలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

### పార్టీ తరపున మృతుల కుటుంబాలను

## ఆదుకుంటాం

**మృతుల కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం**
**అందజేత : మాజీ ఏం.పీ మార్గానీ భరత్ రామ్**



**ఉంద్రాజవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలంలోని తాడిపర్రులో ఇటీవల జరిగిన విద్యుతాఘాతం తో మరణించిన వారి కుటుంబ సభ్యులను బుధవారం రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పరామర్శించారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ తరపున మృతుల కుటుంబాలకు ఆయన సానుభూతి ప్రకటించారు. పార్టీ తరపున మృతుల కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున నగదు రూపేణా ఆర్థిక సహాయం ఆయన స్వయంగా అందజేశారు.



### గద్దర్ జాతీయ సేవా పురస్కారం అవార్డు పోస్టర్‌ను

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డిసెంబర్ 12 న జరిగే గద్దర్ జాతీయ సేవా పురస్కారం అవార్డు పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా పి గన్నవరంలో డిసెంబర్ 12 తేది పి గన్నవరం సాయితేజా జూనియర్ కళాశాల నందు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరిచుకుని స్వచ్ఛంద సంస్థలు, కవులు, కళాకారులు రక్త దాతలు, ప్రభుత్వ ఉద్యోగులకు వివిధ రంగాలలో సమాజానికి సేవచేస్తున్న పెద్దలను గౌరవించేందుకు, చిన్న వారిని ప్రోత్సహించేందుకు మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాక అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆద్వర్యంలో ప్రజా గాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డు కార్యక్రమం గోడపత్రిక ను బుధవారం ఉదయం 10 గంటలకు పి గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమానికి ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ ముఖ్య అతిథిగా వస్తున్నారని కోరుకొండ జాన్ తెలియజేసారు ఈకార్యక్రమంలో నియోజవర్గములో నాలుగు మండలాల ముఖ్య నాయకులు జడ్పిటిసిలు సర్పంచులు,ఎంపీటీసీలు పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన జాన్ ని అభినందించారు.

### పట్టభద్రుల ఓటర్ నమోదులో

## అనూహ్య స్పందన

**ఆఖరిరోజు ఓటు నమోదు వేగవంతం**
**నమోదు అవగాహన కార్యక్రమంలో అత్తి సత్యనారాయణ (అనుశ్రీ)**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక నందం గనీరాజు సెంటర్ వద్ద కూటమి తరపున జనసేన యువ నాయకులు బయ్యపు నీడి సూర్య ఆధ్వర్యంలో ఐదవ రోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజమహేంద్రవరం సిటీ ఇన్చార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ప్రత్యేకంగా హాజరై,ఓటర్లకు ఓటు నమోదు ప్రక్రియను వివరించారు. అనుశ్రీ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కార్యక్రమం రాజమండ్రి నగరంలో ప్రజలనుంచి అనూహ్య స్పందన వచ్చింది, రాబోయే రోజుల్లో "ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవడం ద్వారా విరి ఓటు తో మంచి పాలకులను ఎన్ను కోవడానికి ప్రజలు వారి పాత్రను పెంచుకోవాలి.ఇది ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 7000 వరకు ఓట్లు నమోదయ్యా యని అనుశ్రీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ వైవిడి ప్రసాద్, ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి నల్లంశెట్టి వీరబాబు, సిటీ కార్యదర్శి విన్నావాసు, సిటీ సంయుక్త కార్యదర్శి ఫణి,జనసేన నాయకులు తలారి శ్రీను,విక్టరీ వాసు,సింహాద్రి,సూర్యమిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.



## డిఈఓను మర్యాదపూర్వకంగా కలిసిన జి.వి.రావు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో స్థానిక మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి సలీం భాషాను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా డిఈఓను ఆత్మీయంగా సత్కరించారు.అనంతరం అయన మాట్లాడుతూ విద్యా పరంగా చైతన్యం గల అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఈఓ గా సలీం భాషా భాద్యతలు స్వీకరించడం ఆనందదాయకం అన్నారు.డిఈఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తికి కృషి చేస్తున్న జి.వి.రావు కృషి అభినందనీయం అన్నారు.



## లోవరాజు కుటుంబానికి అండగా ఉంటాం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గం వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ యర్రపోతవరం గ్రామంలో కుడిపూడి లోవరాజు తల్లి కుడిపూడి సుబ్బాయమ్మ అకాల మరణాకి చింతిస్తూ ప్రగడ సానుభూతి తెలియడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ లోవరాజు కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో,ఎంపీపీ పంపన సుబ్బారావు,మాజి వైస్ ఎంపీపీ వసంశెట్టి శ్రీను, యర్రపోతవరం వైస్ ప్రెసిడెంట్ పలివేల మణీ బాబు,వసంశెట్టి ప్రసాద్, వాసంశెట్టి నాగు, మెడిశెట్టి రాంబాబు, కటకం చిన్న,పైడమల్ల వెంకన్న,మరియు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొకోవడం జరిగింది.



### రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు

## ప్రారంభించిన సిద్ధార్థ హాస్పిటల్

**- రూరల్ ఎమ్మెల్యే నానాజీ**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** సిద్ధార్థ హాస్పిటల్ 1983 నుండి రోగులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నారని ఆధునిక సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు(నానాజీ) అన్నారు. సిద్ధార్థ హాస్పిటల్ నందు రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్స సేవలు బుధవారం ఆయన సిటీ ఎమ్మెల్యే కుమారుడు వనమాడి మోహన్ వర్మతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలుగా చెడ్డపేరు తెచ్చుకో కుండా రోగులకు సేవలు అందించడం ఇక్కడి వైద్యుల పనితీరుకు నిదర్శనమన్నారు. రోబోటిక్ యొక్క ఖచ్చితత్వం, సర్జరీ యొక్క నైపుణ్యానికి తోడ్పడుతుందని, అంతేగాని రోబో ఆపరేషన్లో సర్జన్ సేవలు తప్పనిసరిగా ఉంటాయని అన్నారు.కాకినాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ రోబోటిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఇటువంటి రోబోటిక్ కీళ్ళ మార్పిడి సర్జరీ కోసం హైదరబాద్, విజయవాడ వంటి పెద్ద ప్రదేశాలకు వెళ్ళనవసరం లేదని తెలియచెప్పారు. డా.ఐ. వి.రావు, డా.ఆర్వీ. రమణా రావు తదితర వైద్యులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ వ్యవస్థాపకులు డా.ముత్తా వెంకటేష్, డా.శశికళ, డా.ఆదిత్య కృష్ణ, డా.వంశీ కృష్ణ, డా.అగర్వాల్, మల్లిపూడి వీరు,అమన్ జైన్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక వేత్త దూసర్లపూడి దీక్ష విరమింపజేసిన జిల్లా కలెక్టర్

## సగిలిషాన్ మోహన్



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** 2025-26ఆర్థిక సంఘం నిధులు వచ్చే విధంగా విలీనగ్రామాల తో కాకినాడ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉత్తర్వులు కాపీ అందజేసిన జిల్లా యంత్రాంగం 7.11.2024 మూడు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు దీక్షా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ జిల్లా అధికారులతో సందర్శించి పరామర్శిం చారు. పబ్లిక్ డిమాండ్ ను గాంధేయ మార్గంలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు చేసిన ప్రజాహిత ప్రయత్నాన్ని ముకుళిత హస్తాలతో అభివాదం చేసి అభినందించారు. కాకినాడలో విలీన గ్రామాలతో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సకాలంలో జరిపించి 2025-26 ఆర్థిక సంఘం వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు వహించడానికి సంసిద్ధంగా ఉందని సంబధిత 2పేజీల ఉత్తర్వులను నిమ్మరసం అందించి నిరాహార దీక్ష విరమణ చేయించారు. సుమారు 25 నిమిషాల పాటు చర్చించారు. ముఖ్యమంత్రిని డిప్యూటీ ముఖ్య మంత్రిని రాజధాని క్యాంప్ కార్యా లయంలో కలిసేందుకు విలీన గ్రామాలసాధన సమితి ప్రతినిధి బృందా నికి ప్రభుత్వ పరంగా అపాయింట్మెంట్ అవకాశం కల్పించాలని పౌర సంఘం నాయకు లు కోరిన అంశాన్ని సమ్మతించారు. అనంత రం పాత్రికేయులతో మాట్లాడుతూ 14 ఏళ్లుగా తూరంగి ఇంద్రపాలెం చీడిగ వలస పాకల వాకలపూడి రమణయ్య పేట స్వామినగరం టీచర్స్ కాలనీ మున్నగు 8 అర్బన్ గ్రామాలు కోర్టు వ్యాజ్యాల కార ణంగా ఎన్నికలకు నోచు కోలేదని 2016 లో గెజిట్ గవర్నర్ ఆర్డినె న్సు ద్వారా విలీనం కాబడినప్పటికీ ఎన్ని కల కమీషన్ నోటిఫికే షన్ 2017లో రావడం వలన దస్త్రాల ప్రక్రియ పూర్తి కాకపోవడంతో 48డివిజన్లకే పరిమిత మై ఎన్నికలు జరిగాయ ని గత రెండేళ్లుగా కార్పో రేషన్ ఎన్నికలకు ఆటం కం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి విలీనం సమస్యలు అధికంగా వున్నందున ప్రత్యేక కార్యాచరణ చేపట్టి రెండునెలల్లో ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి వుందని మున్సిపల్ శాఖా మంత్రి పి.నారా యణ వెల్లడించిన అంశాలను ఉదహరిం చారు. రాబోయే ఏడాది ఆర్థిక సంఘం నిధులు వచ్చే విధంగా ప్రభుత్వ ప్రక్రియలు అమలవుతా యని పేర్కొన్నారు. రమణరాజు మాట్లాడు తూ 5వ తేదీన దీక్ష చేపట్టిన వెంటనే కలెక్టర్ స్పందించి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తెలియజేసి దీక్షా శిబిరానికి అర్ధరాత్రి వేళ డి ఆర్ వో జె వెంక ట్రావు ను పంపించి చర్చలు జరపడం ప్రభుత్వానికి పంపిన 4పేజీల నివేదిక అందించడం నగరానికి వచ్చిన మున్సిపల్ మంత్రి దృష్టికి విషయాన్ని తీసుకు వెళ్ళడం నేరు గా దీక్షా శిబిరానికి వచ్చి నిమ్మరసం అందించి పబ్లిక్ డిమాండ్ దీక్షను విరమింప జేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ప్రభుత్వ యం త్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘీభావం తెలిపిన జాతీయ ప్రాంతీయ రాజకీయ పార్టీల నాయ కులకు ప్రజా సంఘాల కు 8విలీనగ్రామాల ప్రజలకు మాజీ ప్రజాప్ర తినిధులకు



ధన్యవాదా లు తెలిపారు. త్వరలో పౌర సంఘం డెస్క్ మీటింగ్ నిర్వహించి సదస్సు నిర్వహణ విలీన గ్రామాలతో కార్పోరేషన్ ఎన్నికల ప్రక్రియ వచ్చే వరకు నిరంతర పాదయాత్ర ద్వారా ప్రజచైతన్య క్రియాశీల కార్యాచరణ చేపట్టేందుకు అన్ని వర్గాల అభిప్రాయం తీసుకుంటామని ప్రకటించారు. చింతపల్లి అజయ్ కుమార్ పెద్దింశెట్టి రామకృష్ణ తొట్టెంపూడి రాజా తటవర్తి సుబ్బారావు జోగా అప్పారావు ఎం విజయకుమార్ భషీరుద్దీన్ హాసన్ షరీఫ్ జుత్తుక శ్రీనివాసరావు సరగడ రాంబాబు పెంకె నూకరాజు ర్యాలి రవికిరణ్ మద్దు బాబ్జీ డి ఎన్ మూర్తి సలాది శ్రీనివాసబాబు దువ్వూరి సుబ్రహ్మణ్యం చోడిపల్లి సత్య ప్రసాద్ జేడి పవన్ కుమార్ కుక్కల పోతురాజు యాదవ్ పిల్లారి శెట్టి రాజేశ్వరి కముజు నెహ్రూ జి శ్రీనివాసరావు జానపాముల నాగబాబు రాధ తాళ్లూరి రాజు గుబ్బల ఆదినారాయణ కడియాల మూర్తి పోలాబత్తుల శ్రీనివాస రావు ఏడుకొండలు నరసింహా రావు బల రామమూర్తి నాగబాబు ఏసు ఆనంద్ రాజారావు రామకృష్ణారావు శ్రీనివాస చౌదరీ మహేష్ కుమార్ చైతన్య కాకిలేటి రవీంద్ర మున్నగు వారు పాల్గొన్నారు.

### గవర్నమెంట్ స్కూల్ విద్యార్థి

## జాతీయ స్కూల్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ పోటీలకు శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు జాతీయ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక పాఠశాల 9వ తరగతి విద్యార్థిని చేకూరి ఐశ్వర్యాంబిక ఇటీవల ఎస్ జి ఎఫ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్బాల్ ఎంపికలలో ప్రతిభ కనబరిచి జిల్లా జుట్టుకు ఎంపికై పల్నాడు జిల్లా నరసరావు పేట మున్సిపల్ హై స్కూల్లో జరిగిన అండర్ 14 ఇయర్స్ విభాగంలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేసి తద్వారా ఈనెల 17 నుండి 28 తేదీలలో చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ కెప్టెన్ గా ఎంపికైనదని పాఠశాల ప్రధానోపాధ్యా యులు శ్రీటి వి.రాఘవరెడ్డి తెలిపారు. ఎంపికైన చేకూరి ఐశ్వర్యాంబికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వి.రాఘవరెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ శ్రీ కె.వి.ఎస్ఎస్ గంగరాజు, రామచంద్ర పురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ స్టాలిన్,ఆల్ ఇండియా బాస్కెట్బాల్ అసోసి యేషన్ జాయింట్ సెక్రెటరీ జి.చక్రవర్తి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థి ని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## దీపం పథకం ఈకేవైసీకి హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు లోని దీపం పథకం ఈ కే వై సీ కి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ తెలిపారు.బుదవారం చింతూరు లో ఉన్న గ్యాస్ ఈజెన్సీ ని సందర్శించిన పీఓ ప్రజలు నిత్యం ఈ కే వై సీ కోసం తిరుగుతూ ఇబ్బందులు పడుతు న్నారు అని గమనించిన ఆయన అలా కాకుండా ప్రతి మండల తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఇకనుండి ప్రజలు ఎక్కడి వారు అక్కడే ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలి పారు.




### 104 ఉద్యోగుల వేతనాలు

## తక్షణమే చెల్లించండి..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర 104యూనియన్ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని ఈరోజు డిఎంహెచ్వోకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 104 ఉద్యోగులు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి మూడు నెలలు గా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించుకోవడం చాలా కష్టం అవుతుంది అని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహిస్తే 50 వేల రూపాయల ఖర్చు సరిపోతుంది. దీనివలన ప్రజల ధనం వృధా కాకుండా చూడాలి. 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్స్ మరియు డీఈఓ లకు జీవో నెంబర్ 7 ద్వారా వేతనాలు ఇవ్వాల ని . అరవిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని . 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలి. డీఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్ట్ లోపెట్టాలి . ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి. 104 వాహనాలకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ చేయించాలి ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరినారు

## సూపర్ బజార్ విస్తరణకు చర్యలు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడలో ప్రతిష్టాత్మక సూపర్ బజార్ విస్తరణలో భాగంగా కాకినాడ రైతు బజార్లో ఉన్న స్టాల్ను తిరిగి పునరుద్ధరించేందుకు డైరీ ఫారం సెంటర్, అలాగే జగన్నాధపురంలో మరో స్టాళ్ళను తెరిచేందుకు సమావేశం నిర్ణయించి నట్లు సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారా యణ తెలిపారు. బుధవారం సూపర్ బజార్ పాలకవర్గ సమావేశం ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ఆదినారా యణ మాట్లాడుతూ సూపర్ బజార్ ఫార్మసీ స్టోర్ వద్ద ఒక డాక్టర్ను ఉంచి తమ సహకార వినియోగదారులు ఆరోగ్య సేవ చేసేందుకు, కాకినాడ ప్రజల ఆరోగ్యంగా ఉండేందుకు శు ద్ధమైన మంచినీటిని సరఫరా చేసేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే మెయిన్ రోడ్లో ఉన్న సూపర్ బజార్ సముదాయానికి దుకాణ దారులు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారని దాన్ని వేసేందుకు తీర్మానించామన్నారు. వ్యాపార పోటీని తట్టుకునే విధంగా లాభాలను పెంచేందు కు కృషి చేస్తానని చైర్మన్ ఆదినారాయణ తెలిపారు. ఈ సమావేశంలో సీఈవో వి శివాజీ గణేష్, వైస్ చైర్మన్ వరిపల్లి కృష్ణవేణి, డైరెక్టర్లు మన్నే నాగేశ్వరరావు, యాళ్ల పట్టాభిరామయ్య, బత్తిన పైడిరాజు, ముమ్మిడి పవన్ కుమార్, డివివి ప్రసాద్, బి.బాలకృష్ణ, డివి ఆదినారా యణలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్లతో సమావేశం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్లతో అమలాపురం ప్రైవేట్ లాడ్జిలో సమావేశం. రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్, రాజమహేంద్రవరం వారు అమలాపురం, మండపేట, రామచంద్రపురం, ముమ్మిడివరం, కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీల కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది వారికి రివ్యూ మీటింగ్ నిర్వహించారు.

### ఇందుకూరు గ్రామంలో

## ఆటస్థలం కొలుస్తున్న మండల సర్వేయర్, సచివాలయం సర్వేయర్లు

**అల్లూరి జిల్లా, దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇందుకూరు గ్రామంలో ఆటస్థలం సర్వే చేయడానికి మండల సర్వేయరు, సచివాలయ సర్వేయరులు కొలతలు కలవడం జరిగిందని,ఆదివాసి కొండ దొరల సంఘం ఆదివాసీ జేఏసీ దేవి పట్నం మండల కార్యదర్శి యలగడ నాగేశ్వరరావు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.

ఈ సందర్భంగా కొండ దొరల సంఘం ఆదివాసి జేఏసీ దేవీపట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, ఇందుకూరు గ్రామపంచాయతీ అయిన ఇందుకూరు గ్రామంలో ఈరోజు ఆటస్థలం కొలవడానికి దేవీపట్నం మండల సర్వేయర్ చదల రమణారెడ్డి, ఇందుకూరు సచివాలయం సర్వేయరు జయమ్మ ఆధ్వర్యంలో సర్వే చేసి కొలతలేయడం జరిగిందన్నారు. ఈ ఆట స్థలం గురించి గతంలో దేవీ పట్నం తాసిల్దార్ కి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కి వినతి పత్రాలు ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు.దీనికి స్పందనగా అధికారులు స్పందించి ఆట స్థలం సర్వే చేయించడానికి పంపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశామన్నారు.

త్వరితిగతిన ఆటస్థలం అధికారికంగా అప్పగించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,బండారు వీరబాబు,దూసరి హరిబాబు,కొట్టుం ప్రసాద్,ఈరేటి యువ కిరణ్,సర్వేయర్లు శివ,సతీష్ మొదలైనవారు పాల్గొన్నారు.



# మా గ్రామాలకు రోడ్లు నిర్మించండి



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని కూటూరు గ్రామపంచాయతీ పరిధిలోని కూటూరు, ముళ్లూరు, కూటూరు గట్టు గ్రామాలకు రోడ్లు నిర్మించాలని పాయం సీతారామయ్య అన్నారు. ఈ మేరకు ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారిని కలిసి మెమోరాండం అందజేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని, అలాగే బడి పిల్లలు కు సంబందించి మధ్యాహ్నం భోజనం బియ్యం ప్రతి నెల ఇవ్వాలని కోరారు. 2017, 2018 లో మంజూరు అయినా హౌసింగ్ కాలని కి బిల్లులు ప్రభుత్వం మంజూరు చేసి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, నూప రాజు, పద్దం రాజు, పాయం రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ఐటిడిఏ ముందు పోలవరం నిర్వాసితుల నిరసన



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని టేకులబురు గ్రామంలోని భాస్కర కాలనీ కి చెందిన140 కుటుంబాలు చింతూరు ఐటిడిఏ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. పోలవరం నిర్వాసితుల లిస్ట్ లో తమ కాలనీకి చెందిన సుమారు 140 కుటుంబాలకు స్ట్రక్చర్ వేల్యూ లేదని కాలనీవాసులు తెలియజేశారు. ఈ విషయం మీద వెంటనే పరిష్కారం చూపాలని చింతూరు ఐటీడీఏ ఎదుట నిరసన తెలియజేశారు.



## ఐలాజ్ మహాసభలను జయప్రదం చేయండి




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్(ఐలాజ్ )మొదటి రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 8న అన్నవరంలో జరుగుతున్నాయని ,వాటిని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ బుగత శివ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే న్యాయవాదుల సమస్యలపై దేశవ్యాప్తంగా ఐలాజ్ పోరాటాలు చేస్తుందని, న్యాయవాదులపై దాడులకు వ్యతిరేకంగా ప్రొటెక్షన్ యాక్ట్‌ని రూపొందించాలని, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇవ్వాలని, 60 సంవత్సరాల పైబడిన న్యాయవాదులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 21- 22 తేదీలలో ఒడిస్సా రాష్ట్రం కటక్ లో రెండవ జాతీయ మహాసభలు, డిసెంబర్ 8న అన్నవరం శేషాద్రి సదన్‌లో మొదటి రాష్ట్ర మహాసభలు ఐలా జ్ నిర్వహించుకుంటుందని, ఈ సభలను విజయవంతం చేయాలని న్యాయవాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలాజ్ కన్వీనర్ బుగత శివ, కన్వినింగ్ కమిటీ సభ్యులు అవసరాల దేవి ,ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు, సెక్రెటరీ బి. మధుబాబు,మాజీ ఉపాధ్యక్షురాలు ఆడారి సుగుణ ,సీనియర్ న్యాయవాదులు బండారు నరసింహారావు, పైలా సుభాష్ చంద్రబోస్, రామిశెట్టి సత్యనారాయణ, పైలా ప్రతాప్ ,కొల్లేపర సురేంద్ర, జోగ శివ ప్రసాద్, జి .కిషోర్ మరియు న్యాయవాద గుమస్తాలు బాబి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ విడుదల..

**- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్**




**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ ను ఎన్నికల సంఘం ప్రకటించిన దృష్ట్యా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పత్రికా విలేకరుల సమావేశంలో సంబంధిత వివరాలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసిందన్నారు. నవంబరు 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. అదే రోజునుంచి నవంబరు 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఈనెల 19 వ తారీఖున నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 21వ తారీఖున నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. డిశంబరు 5న పోలింగ్, డిశంబరు 9న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ఆఫ్ కాండాక్ట్ ను(ఎంసిసి) అమలు చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి ఉంటారని, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా కాకినాడ డిఆర్ఓ , తూర్పుగోదావరి జిల్లా డిఆర్ఓ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్ఓ, పశ్చిమగోదావరి జిల్లా డిఆర్ఓ, ఏలూరు జిల్లా డీఆర్వోలు వ్యవహరిస్తారని తెలిపారు. ఉమ్మడి తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాలో 113 మండలాలలో మొత్తం 16316 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 9674 మంది, స్త్రీలు 6642 మంది ఉన్నారని, 116 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11 మండలాలలో 12 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని 614 మంది ఓటర్లు ఉన్నారని, తూర్పుగోదావరి జిల్లాలో 19 మండలాలలో 20 పోలింగ్ కేంద్రాలు 2893 మంది ఓటర్లు, ఏలూరు జిల్లాలో 20 మండలాలలో 20 పోలింగ్ కేంద్రాలు 2605 మంది ఓటర్లు, కాకినాడ జిల్లాలో 21 మండలాలలో 22 పోలింగ్ కేంద్రాలు 3333 మంది ఓటర్లు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 22 మండలాలలో 22 పోలింగ్ కేంద్రాలు 3209 మంది ఓటర్లు, పశ్చిమ గోదావరి జిల్లాలో 20 మండలాలలో20 పోలింగ్ కేంద్రాలు 3662 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ఈ నెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాలులో ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీకి సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ కలెక్టర్ కార్యాలయాలు, ఆర్డిఓ కార్యాలయాలు, తాసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్, ఎంఈఓ , పోలింగ్ స్టేషన్లో ఈరోజు నుంచి హార్డ్ కాపీ , సాఫ్ట్ కాపీ ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు.పట్టభద్రులు ఎవరైనా తమ ఓటు నమోదు చేసుకోక పోయినట్లయితే ఈ నెల 23 వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సూచించారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో డిఆర్ఓ జె .వెంకట్రావు ,ఎన్నికల సెక్షన్ సూపరిన్డెంట్ జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా భద్రాద్రి ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన వారిని సన్మానించిన కమిటీ సభ్యులు




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై నూతనంగా నిర్మితమవుతున్న ఆంధ్రా భద్రాద్రి నూతన ఆలయ నిర్మాణానికి ప్రత్తిపాడు గ్రామానికి చెందిన చెలంకూరి రాజబాబు దంపతుల ఆధ్వర్యంలో వారి బంధువులు కీర్తి శేషులు నల్లం వెంకట రత్నం భార్య నల్లం సావిత్రి,వారి కుమారులు ఉదయ భాస్కర్, చంద్రశేఖర్, వీర వెంకట సత్యనారాయణలు కలిపి లక్ష రూపాయల నగదును విరాళంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకి అందచేశారు.అలాగే ప్రత్తిపాడు గ్రామానికి చెందిన ప్రముఖ ఫైనాన్స్ వ్యాపారి యాళ్ళ గంగబాబు దంపతులు ప్రధాన ఆలయంలో లక్ష్మి దేవి విగ్రహ నిర్మాణం నిమిత్తం ఒక లక్ష యాభై వేల రూపాయలు విరాళంగా ప్రకటించారు.విరాళాలు ఇచ్చిన వారిని కుటుంబ సమేతంగా ఆలయ కమిటీ సభ్యుడు, ప్రముఖ పురోహితులైన తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో వేద మంత్రోచ్ఛరణతో శాలువాలు కప్పి సన్మానం చేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చాట్ల పుష్పారెడ్డి,రెడ్నం రాజా,పత్రి రమణ,గోగుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముదునూరిని కలిసిన ప్రత్తిపాడు మండల ఎంపీటీసీలు

**మురళీ కృష్ణంరాజుని సన్మానించిన వైస్సార్సీపీ శ్రేణులు**

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజుని ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో చిన శంకర్లపూడి సర్పంచ్ ఏపూరి రామారావు, ఎంపీటీసీ పిల్లా చిన్నా,ఏలూరు ఎంపీటీసీ దాడిశెట్టి చక్రధర్,టి రాయవరం ఎంపీటీసీ తటవర్తి రామన్న దొర ధర్మవరం ఎంపీటీసీ నానిపల్లి చంటి ఆధ్వర్యంలో పలువురు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మురళీ కృష్ణంరాజుని వైస్సార్సీపీ శ్రేణులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైస్సార్సీపీ



నాయకులతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై ముదునూరి చర్చించారు.ఈ కార్యక్రమంలో జువ్వల బాబు, మరియు మాజీ ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జీడిమామిడి తోటలకు బీమా అమలు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం మండలం, కొండ తిమ్మాపురం గ్రామంలో జీడి మామిడి రైతులకు ప్రభుత్వం బీమా సదుపాయం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల ఉద్యా నశాఖ అధికారిణి శ్రీవల్లి తెలిపారు. సవరించిన వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా రబీ సీజన్కు సంబంధించి జీడిమామిడి పంటకు బీమా సదుపాయం కల్పించినట్లు ఆమె తెలిపారు. ఎకరాకు రూ.1,500 చొప్పున రైతులు నవంబరు 15 లోగా చెల్లించేం దుకు అవకాశం కల్పించారని ఆమె తెలిపారు. ఈ బీమా 2025 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతుందన్నారు. ఇది మూడేళ్లకు పైబడిన తోటలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన టర్మ్ షీట్లో ఉన్న వాతావరణ అంశానికి వ్యత్యాసం ఉన్నట్ల యితే రైతులకు నష్టపరిహారం చెల్లిస్తారన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించిన నష్టాలను 72 గంటలలోపు ఇఫ్కోటోకియో వారి టోల్ ఫ్రీ నెంబర్కు తెలియజేయాలన్నారు. వివరాలకు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిజ్యోతుల వీరాస్వామి, పెంటకోట శ్రీధర్, నూకతటి ఈశ్వరరావు ప్రజా ప్రతినిధులు, మండల ఉద్యా నశాఖ అధికారిణి శ్రీవల్లి, విహెచ్ఏ జలజ పాల్గొన్నారు.

## 104 సిబ్బంది జీతాలు చెల్లించాలని

**డిప్యూటీ డి యం & హెచ్ ఓకు వినతి పత్రం**






**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా రంపచోడవరం మరియు చింతూరు డివిజన్ 104 ఉద్యోగులు అరబిందో యాజమాన్యం నుండి రావలసిన,జీతాలు బకాయిలను యన్ డి ఎ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని 104(సిబ్బంది ) ఉద్యోగులకు న్యాయం చేయాలని, డిప్యూటీ డి యం &. హెచ్ ఓ డాక్టర్ పులయ్యకు ఆరోగ్య శ్రీ డి సి డాక్టర్ దేవిడ్‌కు, 104 సిబ్బంది బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వడం లేదని, కుటుంబాలను పోషించటం కోసం చాల కష్టాలను ఎదుర్కోవలసి వస్తుందనివారు వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా దనము వృధా కాకుండా చూడాలని 2020 తదుపరి విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓ కు జి.ఓ 7 చేర్చాలన్నారు. ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో 104 డి ఇ ఓ లు పోశయ్య, కె రమేష్ ,మనోహర్, డ్రైవర్‌లు కోట్ల పవన్ కుమార్ ,శ్రీనివాస్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## డ్రైవర్ ముచ్చిక సాయిబాబు దొర మృతికి జిసిసి డిఎంపై కఠిన చర్యలు తీసుకోవాలి



**అల్లూరి జిల్లా, దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** జీసిసి డ్రైవర్ ముచ్చిక సాయిబాబు దొర హఠాత్తు గుండెపోటు మృతికి కారణమైన, జీసిసి డివిజనల్ మేనేజర్‌పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం మండలం, బందపల్లి గ్రామానికి చెందిన ముచ్చిక సాయిబాబా దొర రంపచోడవరం గిరిజన కార్పొరేషన్ నందు గత కొన్ని ఏళ్లుగా కాంటాక్ట్ పద్ధతిలో డైలీ కూలీగా వ్యాన్ డ్రైవర్ గా ఎంతో బాధ్యతయుతంగా పనిచేస్తున్న ముచ్చిక సాయిబాబు దొరకు జీసిసి డిఎం ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా చట్ట విరుద్ధంగా డ్రైవర్ ఉద్యోగం నుండి తొలగించి అదే డ్రైవర్ ఉద్యోగంలో వేరొక గిరిజనేతరడును వ్యాన్ డ్రైవర్ గా నియమించడంతో, నా ఉద్యోగం నాకు ఇప్పించమని జీసిసి డి ఎం కు రంపచోడవరం ఐటీడీఏ పీఓ కు ఎన్నిసార్లు విన్నవించిన పైనుంచి వచ్చిన ఆదేశాలు నేనేం చేయలేనని తెలియజేశారన్నారు. ముచ్చిక సాయిబాబు దొరను డ్రైవర్ ఉద్యోగం నుండి తొలగించడంతో గత రెండు నెలల నుండి మానసిక ఒత్తిడికి గురై అప్పటినుండి నా భార్య ఇద్దరు పిల్లలను ఎలా పోషించాలని తెలియక మానసిక ఒత్తిడికి గురై ఈనెల నాలుగో తేదీన జీవో 3ని చట్టబద్ధత కల్పించాలని రంపచోడవరం ఐటిడిఏ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని అనంతరం జీసిసి డిఎం కి డ్రైవర్ ఉద్యోగం తిరిగి ఇప్పించమని ముచ్చిక సాయిబాబు దొర కలిసినప్పటికీ, ఎటువంటి స్పందన లేకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందరాన్నారు. ముచ్చిక సాయిబాబు దొర మృతికి కారణమైన జీసిసి డిఎం పై కఠినచర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేపీసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, ఆదివాసి జేఏసీ దేవిపట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న అన్నవరం స్వామి వారి తెప్పోత్సవం

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం నగర పంచాయతీ ఏలేశ్వరంలో అనంతలక్ష్మి సమేత శ్రీసత్యనారాయణ స్వామి వారి గుడి వద్ద 18 రోజులు సత్యదీక్ష. ధరించిన భక్తులకి ఆలయంవద్ద స్వామి వారికి అభిషేకం.పూజ అయిన తర్వాత అర్చకులు పొన్నూరు సత్య నారాయణ ఆచార్య నరసింహ ఆచార్య సత్య స్వామికి మాలాధారణం వేసినారు. ఈ నెల 13 తేదీన అన్నవరంస్వామి వారి తెప్పోత్సవం 15 తేదీన స్వామి వారి గిరిప్రదక్షిణలో సత్య స్వాములు భక్తులు పాల్గొనాలని స్వామివారి ఆశీస్సులు పొందాలని సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు భక్తులకి వివరించారు. అయ్యప్ప స్వాములు. బదిరెడ్డిగోపి సత్యస్వాములు బూరుగుపూడి చిన్నఏలూరు లింగంపర్తి ప్రత్తిపాడు చుట్టుపక్కల



భక్తులు 82 మంది దీక్ష ధరించారు. ఈ స్వామి భక్తులు కార్యక్రమంలో పొట్ల సత్య నారాయణ. ఉల్లూరి త్రిమూర్తులు వట్టూరి అమ్మాజి. పసుపులేటి అర్జునరావు సూర్య కుమారి, నామాల శీను, దాడిశెట్టి శేషగిరి అశోక్. శివగోపాలకృష్ణఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోందిలో పంటల భీమాపై రైతులకు అవగాహన

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ అనే పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి రూ.6000/- ఆర్థిక సహాయం అందిస్తుంది. పంట రుణం తీసుకోని రైతులు చెల్లించవలసిన ప్రీమియం వివరాలు పంటల వారీగా వరి ఒక ఎకరానికి రూ.630/- చివరి తేదీ.31-12-2024. మినుము, పెసలు ఒక ఎకరానికి రూ.300/- చివరి తేదీ. 15-12-2024. పైన తెలిపిన పథకాల రిజిస్ట్రేషన్ కొరకు ప్రీమియం చెల్లించుటకు దగ్గరలో ఉన్న మీ సేవ ఆధార్ సెంటర్ ని సంప్రదించగలరు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బసా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకరావు, గ్రామ ఉద్యానవన సహాయకులు నానిబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు
# సచివాలయ ఉద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్కిల్ డెవలప్మెంట్ పై సచివాలయ ఉద్యోగులకు ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగిందని ఈఓపి ఆర్డి కె.వి.ఎస్.ఎస్.ఎస్ మూర్తి విలేకరులకు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ టి. గణేష్ కుమార్ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులకు వి. ఫణి కుమార్,ధన రాజేష్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని ఈఓపిఆర్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ శివ గోపాల్, జూనియర్ అసిస్టెంట్ ఎ. సుమతి పాల్గొన్నారు.

# విజయవాడలో కరెంట్ బిల్లు అధిక భారం నిరసనలో డాక్టర్ టీ కె విశ్వేశ్వరరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడలో ధర్నాచౌక్ లో విద్యుత్ చార్జీల పై నిరసన ధర్నా నిర్వహించారు.జగన్ ప్రభుత్వాన్ని విద్యుత్ ఛార్జీలపై విమర్శించిన చంద్రబాబు చేస్తున్నదేమిటి ?? పెరగబోయే ఛార్జీలపై మూడు రోజుల నిరవధిక నిరసన తో మా పోరాటం అని ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి వెల్లడించారు. అమరావతిలో విద్యుత్ చార్జీల పెంపు ను నిరసిస్తూ వైఎస్ షర్మిల ఆందోళన. ధర్నాకు తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి కె విశ్వేశ్వర రెడ్డి, పిసిసి వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర ఎస్సి సెల్ విభాగానికి ఓబ్జెర్వర్ మార్టిన్ లూదర్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో విజయవాడ తరలి వెళ్లి ధర్నా పాల్గొన్నారు



## ద్విచక్ర వాహనదారులందరు
# తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి






- గౌరవ సుప్రీంకోర్టు, హైకోర్టు వారి మార్గదర్శకాలు మేరకు అవగాహన కల్పించాలి
- ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్లను పంపిణీ
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ద్వికక్రవ వాహనాలు నడిపే వారందరు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాదాలు పై అవగాహనా కార్యక్రమానికి జిల్లా జడ్జి గంధం సునీత ముఖ్య అతిథిగా హాజరై ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా గంధం సునీత మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు వారి ఆదేశాలు, రాష్ట్ర హైకోర్టు వారి సూచనల మేరకు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ద్విచక్ర వాహనాన్ని నడిపే వారందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. హెల్మెట్లు ధరించని కారణంగా ప్రమాద సమయంలో గాయాలు ఎక్కువగా తగిలే అవకాశం ఉందని పేర్కొన్నారు. గత మాసంలో ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ర్యాలీని కూడా నిర్వహించడం జరిగిందని స్పష్టం చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద బ్యాంకర్స్, హార్లిక్స్ ఫ్యాక్టరీ, ఏపీ పేపర్ మిల్క్ యాజమాన్యాలతో సంప్రదించి వారి సహకారంతో హెల్మెట్ పంపిణీ ప్రక్రియకు జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా హెల్మెట్ కొనుగోలు చేయలేని ప్రభుత్వ కళాశాలలో పేద విద్యార్థులకు, జూనియర్ అద్వకేట్లకు గత 15 రోజులు క్రితం 148 హెల్మెట్లను పంపిణీ చేసామన్నారు. స్టేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్,బ్యాంక్ ఆఫ్ బరోడా వారు సహకారంతో 250 హెల్మెట్లను పంపిణీ నిమిత్తం అందచేశారన్నారు. నేడు ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న బాలికలకు, బాలురుకు, జూనియర్ అద్వకేట్లకు హెల్మెట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన రెండు రకాల ఉపయోగాలు ఉన్నాయని అనుకోని ప్రమాదాలకు గురైనప్పుడు సురక్షితంగా గాయాలు నుంచి తప్పించుకొని ప్రాణాలను కాపాడుకొనే అవకాశం ఉందన్నారు. హెల్మెట్ ధరించలేదని డిఫెన్స్ వాదన కూడా ఉండదన్నారు. నేడు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ చేసే విధంగా మార్గదర్శకాలు ఇచ్చిన సుప్రీంకోర్టు, హైకోర్టు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా మేము అడిగిన వెంటనే బ్యాంకర్ల ప్రతినిధులు ముందుకు వచ్చి హెల్మెట్లను పంపిణీ నిమిత్తం అందించి నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

ఈ కార్యక్ర మంలో జిల్లా సేవాధికార సంస్థ సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్ బాబు, బార్ అసోసియేషన్ సెక్రెటరీ పి.రమేష్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ టి.శ్రీనివాస్, కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ జి. రఘుకుమార్,బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ కెవిఎన్, ప్రసాద్ ఆర్ట్స్ కళాశాల,ఉమెన్స్, ఎస్ కే వి టి కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు,జూనియర్ అద్వకేట్లు తదితరులు పాల్గొన్నారు.

## రఘుదేవపురం పంచాయతీలో
# డి.ఎల్.పి.ఓ.రికార్డుల తనిఖీ







**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం సీతానగరం. మండలం రఘుదేవపురం గ్రామపంచాయతీలో ఇటీవల కాలంలో వచ్చిన పలు పత్రికల కథనాల ఆరోపణల నేపథ్యంలో పంచాయతీలో జరిగిన అవినీతిపై జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి దృష్టి సారించారు. 2022 నుండి 2024 ఆర్థిక సంవత్సరాల్లో రఘుదేవపురం గ్రామ పంచా యతీలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల లెక్కా పత్రం లేకుండా పోవడంతో ఈఓపిఆర్డీ ఉన్నతాధికారులు ఇచ్చిన సమాచారం మేరకు ఆరుగురికి జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. షోకాజ్ నోటీసులు అందుకున్న వారిలో పంచాయతీ సర్పంచ్ ఇందుగమెల్లి చంద్రలీల 38,89,788/- రూపాయలు, కార్యదర్శులు రాజశేఖర్ 15,83, 271/-రూపాయలు, అప్పారావు 15,63,221/-రూపాయలు, సాయి 15,73,835/-రూపా యలు, పంచాయతీ బిల్లు కలెక్టర్ అర్జునుడు 17,26, 053/-రూపాయలు, లాల్ కుమార్ 15,02, 050/- రూపాయల కు సంబంధించి మొత్తం 1కోటి 18 లక్షల 38 వేల రూపాయలు దుర్వినియోగం అంటూ రాసిన కథనాలు సరి కాదన్నారు. ఈ పంచాయతీ నందు హౌస్ టాక్స్ వసూలు చేసింది పదకొండు లక్షల రూపాయలు మాత్రమేనని ఇంకా ఈ పంచాయతీలో ఇరవై ఎనిమిది లక్షల యాభై వేల రూపాయలు వసూలు చేయాల్సింది ఉందన్నారు. మిగిలిన హౌస్ టాక్స్ రికవరీ కొరకు సచివాలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

సర్పంచ్, వార్డు మెంబర్ల స్టేట్మెంట్ లు రికార్డు చేసామని, రికార్డులను పరిశీలించడానికి డిఎల్పిఓ కార్యాలయానికి రికార్డులను తీసుకు వెళ్తామని తెలిపారు.

పంచాయతీలో పారిశుధ్య కార్మి కులకు జీతాలు ఇవ్వాల్సి ఉందన్నారు. అవాస్తవాలను ప్రచురించే వార్తా కథనాలను నమ్మవద్దని ప్రజలకు డిఎల్పిఓ తెలియజేశారు. పంచాయతీ అధికారులు జారీ చేసిన నోటీసుల మేరకు సంబంధిత బిల్లులను, పంచాయతీ జమ ఖర్చుల పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

## డ్రైవర్ సాయిబాబుదొర మృతికి జిసిసి డిఎం పై
# కఠినచర్యలు తీసుకోవాలి






- ఆదివాసి సంఘాల జేఏసీ డిమాండ్

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** జీసిసి డ్రైవర్ ముచ్చిక సాయిబాబు దొర హఠాత్తు గుండెపోటు మృతికి కారణమైన జీసిసి డివిజనల్ మేనేజర్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం మండలం, బందపల్లి గ్రామానికి చెందిన ముచ్చిక సాయిబాబా దొర రంపచోడవరం గిరిజన కార్పొరేషన్ నందు గత కొన్ని ఏళ్లుగా కాంటాక్ట్ పద్ధతిలో డైలీ కూలీగా వ్యాన్ డ్రైవర్ గా ఎంతో బాధ్యతయుతంగా పనిచేస్తున్న సాయిబాబు దొరకు జీసిసి డిఎం ముందస్తుగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా చట్ట విరుద్ధంగా డ్రైవర్ ఉద్యోగం నుండి తొలగించి అదే డ్రైవర్ ఉద్యోగంలో వేరొక గిరిజనేత్రుడు ను వ్యాన్ డ్రైవర్గా నియమించడంతో,నా ఉద్యోగం నాకు ఇప్పించమని జీసిసి డి ఎం కు రంపచోడవరం ఐటీడీఏ పీఓ కు ఎన్నిసార్లు విన్నవించిన పైనుంచి వచ్చిన ఆదేశాలు నేనేం చేయలేనని తెలియజేశారన్నా రు.సాయిబాబు దొరను డ్రైవర్ ఉద్యోగం నుండి తొలగించడంతో గత రెండు నెలల నుండి మానసిక ఒత్తిడికి గురై అప్పటినుండి నా భార్య ఇద్దరు పిల్లలను ఎలా పోషించాలని మానసిక ఒత్తిడికి గురై ఈనెల నాలుగో తేదీన జీవో 3ని చట్టబద్ధత కల్పించాలని రంపచోడవరం ఐటిడిఏ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని అనంతరం జీసిసి డిఎం కి డ్రైవర్ ఉద్యోగం తిరిగి ఇప్పించమని సాయిబాబు దొర కలిసినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందరాన్నారు. సాయిబాబు దొర మృతికి కారణమైన జీసిసి డిఎం పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసి జేఏసీ దేవిపట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ మండలంలోని
# ఆలయాల అభివృద్ధికి సహకరిస్తా

-కంబాల శ్రీనివాసరావు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి అన్నివిధాల సహకరిస్తానని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీని వాసరావు అన్నారు. మంగళవారం కోరుకొండ పాండురంగస్వామి ఆలయంవద్ద అయ్యప్పస్వాములు ఘనంగా నిర్వ హించిన పడిపూజ కార్యక్రమానికి కంబాల ముఖ్యఅతిథిగా విచ్చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుకొండ, పరిసర ప్రాంతాల గ్రామాల ఆలయాల అభివృద్ధికి విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీ రంగపట్నం గ్రామానికి 5లక్షల రూపాయలు విరాళం అందజేశానని తెలిపారు. శ్రీ వల్లి సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి విరాళం అందజేస్తానని తెలిపారు. కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి శాశ్వత షెడ్డుకి దాదాపు పది లక్షలు ఖర్చవుతుందని కమిటీ సభ్యులు తెలిపారన్నారు. త్వరలోనే పది లక్షలు విరాళం అందజేస్తానన్నారు.అయ్యప్ప భక్తుల కోరిక మేరకు వచ్చే ఏడాదిలోపు అయ్యప్పస్వామి నూతన ఆలయ నిర్మాణానికి కావలసిన సహాయ సహకారాలు అంది స్తానన్నారు. ఎవరు కష్టం వచ్చిందని తన దగ్గరకు వచ్చిన ఆదుకుంటానన్నారు. కోరు కొండ మండలంలో పేదప్రజలు, అభాగ్యులకు ఎల్లప్పుడు సహాయం కోసం వచ్చిన ఆదు కుంటానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్నదొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరు జగన్నాథరావ్ శర్మ, అయ్యప్పస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకన్నమాంబ ట్యాక్సీ ఓనర్స్, వర్కర్స్ సంక్షేమ సంఘం
# గౌరవ అధ్యక్షుడిగా కేశవభట్ల శ్రీనివాసరావు





- టాక్సీ కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తా..

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి రైల్వే స్టేషన్ లో టాక్సీ ఓనర్స్, డ్రైవర్స్ ,కార్మికుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలుతో పాటు వారి సంక్షేమానికి కృషి చేస్తానని శ్రీ కన్నమాంబ టాక్సీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ,కేశవభట్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కేశవభట్ల శ్రీనివాస రావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం రాజమండ్రి రైల్వే స్టేషన్లో సంక్షేమ సంఘం నూతన గౌరవాధ్యక్షుడిగా నియమితులు కావడంతో టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ ఘనంగా సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 30సం వత్సరాల పాటు శ్రీ కన్నమాంబ టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులుగా మాన్యశ్రీ స్వర్గీయ కర్రీ కృష్ణారెడ్డి విశేష కృషి చేశారని పేర్కొన్నారు . ఆయన చూపిన మార్గంలో టాక్సీ కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు . టాక్సీ కార్మికుల పిల్లలకు విద్య వైద్యం తదితర అంశాలలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని ప్రకటించారు .రైల్వే స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణకు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు .ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో రాజమండ్రి రైల్వే స్టేషన్ మేనేజర్ రంగనాథ్ ,సీటీఐ సుంకర చంద్రమౌళి,ఆర్పిఎఫ్ ఇన్ స్పెక్టర్ సైదయ్య ,ఆర్పీఎఫ్ ఎస్ఐ లక్ష్మి, హెల్త్ ఇన్స్పెక్టర్ రోహిత్, టీటీఐ సతీష్ బాబు, ట్రస్ట్ సభ్యులు ఏవి నాగరాజు, చిటికెన సత్యనారాయణ, బండారు శ్రీనివాసరావు, సంక్షేమ సంఘం బంగారయ్య, సెక్రటరీ రమేష్, ట్యాక్సీ ఓనర్లు, డ్రైవర్ పాల్గొన్నారు.

# కోటేశ్వరరావుకు స్వర్ణాంధ్ర అభినందనలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త, దానశీలి, నగర ప్రముఖులు ముక్కిన అక్కిన మునీ కోటేశ్వరరావు ను తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా నియమితులైన సందర్భంగా స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు స్వర్ణాంధ్ర మిత్ర బృందంతో కలిసి అభినందించారు. బుధవారం ఉదయం స్థానిక విద్యా నగర్లోని కోటేశ్వరరావు స్వగృ హంలో రాంబాబు కలిశారు.ఈ సందర్భంగా సాధారణ భక్తులకు సౌకర్యవంతమైన, సరలీ కృతమైన నియమ నిబంధనలు ఉండేలాగా పాలకమండలి చర్చించాలని అందు కు కోటేశ్వరరావు కృషి చేయాలని రాంబాబు కోరారు. కోటేశ్వరరావు కుటుంబం స్వర్ణాంధ్ర సేవా సంస్థకు అందించిన సహకారాన్ని రాంబాబు గుర్తు చేశారు. రాంబాబుతో పాటు స్వర్ణాంధ్ర సభ్యులు బత్తుల భరణి తాతేశ్వర్, సంపంగి చిన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ ఈ-వేస్ట్ మేనేజ్మెంట్ అవగాహన ర్యాలీ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి నారాయణ స్కూల్లో ఏ.జి.ఎం. షేక్ అలీషా ఆధ్వర్యం లో నారాయణ స్కూల్ నుండి పుష్కర్ ఘాట్ వరకు సాఫ్ట్ స్కిల్ ఈ-వేస్ట్ మేనేజ్మెంట్ అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి విద్యార్థుల తో సంభాషించి ఈ-వేస్ట్ మేనేజ్మెంట్ యొక్క ప్రాముఖ్యత ను తెలియజేశారు. ఏ.జి.ఎం. షేక్ అలీషా పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వాటిని రీసైకిల్ చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సాఫ్ట్ స్కిల్ ఆర్. అండ్ డి. హెడ్ రాధాకృష్ణ, జోనల్ కో-ఆర్డినేటర్స్ గోపి నాయుడు, సుశీల, హరిత, అకడమిక్ డీన్ వీరేంద్ర, వైస్ ప్రిన్సిపల్స్ దీప్తి, రాజేశ్వరి, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ దివ్య, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణాజిల్లా నాగాయలంకలో
# ఐటీ దాడుల కలకలం

**నాగాయలంక, విశ్వం వాయిస్ న్యూస్:** నాగాయలంకకు చెందిన ప్రముఖ రొయ్యల వ్యాపారి చెన్ను లక్ష్మణరావు స్వగృహం మరియు ఐస్ ఫ్యాక్టరీ, ఇతర సంస్థలపై ఏక కాలంలో దాడులు నిర్వహిస్తున్న ఐటీ అధికారులు. ప్రముఖ రొయ్యల ఎక్సపోర్టర్, వైసీపీ నేత గ్రంధి శ్రీనివాస్ తో ఉన్న సంబంధాల నేపథ్యంలోనే దాడులని భావిస్తున్న వ్యాపార వర్గాలు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
గురువారం/7/నవంబర్/2024
www.viswamvoice.com





# టీడీపి యువనాయకులకు మంత్రి లోకేష్ ఆదర్శం



- లోకేష్ స్ఫూర్తితో రాజమండ్రిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాను
- యువతకు స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ
- రాజమండ్రి నుంచి ముంబై, ఢిల్లీకి నేరుగా ఎయిర్ బస్
- వి.ఎల్.పురంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియానికి శంకుస్థాపన
- రాజమండ్రి అభివృద్ధికి బాటలు వేస్తున్నాం
- ఐదు నెలల్లోనే రూ.6.5 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి
- రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
తనలాంటి యువ నాయకులు విద్య, ఐ.టి.శాఖ మంత్రి నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకుని పనిచేస్తున్నామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. పండుగలు, శెలవులు లేకుండా లోకేష్ విదేశాల్లో పర్యటిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు ఆహ్వానించడం శుభపరిణామమని వ్యాఖ్యానించారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇలా తిరిగి వివిధ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా కృషి చేసేవారని వినేవారమని, ఇప్పుడు మంత్రి లోకేష్ ఇలా చేయడం ఎమ్మెల్యేగా తాను స్వయంగా చూస్తున్నానని అన్నారు. ఆయన స్ఫూర్తితో రాజమండ్రి సిటీలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత నెల 26న తన పుట్టినరోజు సందర్భంగా మెగా జాబ్ మేళా నిర్వహించామని గుర్తు చేశారు. మూడూ నెలల్లో 100 మందికి స్కిల్ డెవలప్మెంట్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. దీని కోసం ఇప్పటికే 58 మంది ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు కృషి చేస్తున్నానని, దీనిలో భాగంగా ఈ ఐదు నెలల్లో నియోజకవర్గంలో రూ.6.5 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రూ.కోటి 30 లక్షల పనులకు శంకుస్థాపన చేశామని, మరో రూ.30 %-% 40 కోట్లు పనులకు ప్రతిపాదనలు పంపించామని వివరించారు. వైకాపా నాయకుల మాదిరి తాము ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా, అనవసర కబుర్లు చెప్పకుండా ప్రజలకు అవసరమైన ప్రతి ప్రాంతంలోనూ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, ఎంపీ పురంధేశ్వరి సహకారంతో రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి వచ్చే నెలలో దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాలకు నేరుగా ఎయిర్ బస్ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజలను, వ్యాపారవేత్తలను వైసీపీ ప్రభుత్వం ఎప్పుడైనా పట్టించుకుందా అని ప్రశ్నించారు. గత వైసిపి పాలనలో ఇక్కడి ప్రజాప్రతినిధులు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. రాజమండ్రిని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని, విఎల్పురం లారీ స్టాండ్ వద్ద త్వరలో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియానికి టెండర్లు సిద్ధమవుతున్నాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఇప్పటికే టెంపుల్ టూరిజం ప్రారంభం అయిందని తెలిపారు. 5 నెలల్లో వైఎస్ఆర్సీపీ చెయ్యలేని పనులు చేసి చూపిస్తున్నామని, వైయస్ఆర్ సీపీ పాలనలో రాజమండ్రి నగరంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాల్లో మాత్రమేనని, కానీ కూటమి ప్రభుత్వం అలా కాదన్నారు. సహాయ సహకారాలు అందిస్తున్న నాయకులకు అభినందనలు తెలిపారు. అవకాశాలను సద్వినియోగించుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుదన్నారు. ఉత్తరాంధ్ర రూపురేఖలు మార బోతున్నాయని చెప్పారు. నూతన స్పోర్ట్స్ పాలసీతో 3 శాతం రిజర్వేషన్ తీసుకువచ్చామని, ప్రతీ ఒక్కరినీ బ్రాండ్ అంబసిడర్లుగా గుర్తించబడతారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. గ్రామ, మండల స్థాయినుంచి మైదానాల నిర్మిస్తా మన్నారు. శాంతి భద్రతలు పరిరక్షించడానికి మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం చేపట్టామని, ఇది చేతల ప్రభుత్వం, కాల యాపన చేసే వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం కాదన్నారు. కూటమి మైత్రి చూసి ఓర్వలేక వైయస్ఆర్ సీపీ నాయకులు కూటమిలో చిచ్చు పెట్టేలా ప్రవర్తిస్తు న్నారని అయినా వారి ఆటలు సాగవని అన్నారు. ఏపీ నీ 20, 30 సంవత్సరాలు అభివృద్ధి పదంలో తీసు కువెళ తామన్నారు. ఎవరైతే చట్టం మీరి పనిచేసారో వారిపైనే చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ అన్నారని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు వైయస్ఆర్సీపీ ఇంకా ఆపలేదని వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హెచ్చరించారు. ఉచిత ఇసుక, కరెంట్ చార్జీలు పై వైయస్ఆర్ సీపీ అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఏ వ్యవస్థ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేసిన కఠిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంత్రి సుభాష్ పై ముఖ్యమంత్రి వాఖ్యల్లో తప్పు లేదని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారని, ప్రతీ అంశానికి కులాన్ని ఆపాదించడం దారుణమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హితవు పలికారు. విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ, మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ద్వారా పార్వతి సుందరి, రాష్ట్ర లీగల్ సెల్ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు కడలి రామకృష్ణ, కురుమిల్లి విజయశేఖర్, మాటూరి రంగారావు, తంగెళ్ళ బాబీ, మొకమాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న మహిళా అఘోరి

- ఆలయంలో ప్రదక్షణ ఆచరించి భీమేశ్వర స్వామిని దర్శించుకున్న అఘోరి..
- సోషల్ మీడియాలో వైరల్ గా మారిన అఘోరిని చూసేందుకు ఎగబడిన భక్తులు..
- భీమేశ్వర స్వామి దర్శనం అనంతరం కాకినాడలోని శ్రీ పీఠంకు బయలుదేరి వెళ్లిన మహిళ అఘోరి..




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:**
అగోరి కామెంట్స్..హిందూ సనాతన ధర్మాన్ని రక్షించడానికి లోక కళ్యాణార్థం ప్రతి దేవాలయానికి వెళ్లి దర్శించుకుంటున్నానని, గో హత్యలు ఆపాలని ఆడపిల్లల మీద దాడులు అరికట్టాలని, హిందూ దేవాలయం మీద దాడులను ఆపాలని అఘోరి కోరారు.. దమ్ముంటే నన్ను ఆపుకోండి ఆపుకోకపోతే మీ సీట్లకే ముప్పొస్తుంది, సీఎం అయినా పీఎం అయినా నా ముందు ఎవరు పనికిరారు కంపల్సరీ ఆ పదవులు లేకుండా చేస్తా..

## నూతన రేట్ల కరపత్రాన్ని
# పలు యూనియన్లకు పంపిణి

- పట్టణ తాపీ పనివారల సంఘం ప్రెసిడెంట్ అడ్డాల బాబురావు అందజేత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన రేట్లు కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. రాజమహేంద్రవరం దేవిచౌక్ లో మరియు పట్టణ తాపీ పనివారల సంఘం ప్రెసిడెంట్ అడ్డాల బాబురావుకి నూతన రేట్లు 2025 జనవరి 4 నుండి అమలు కాబోతున్నటువంటి కొత్త రేట్ల కరపత్రిక వారికి అందజేయడమైనది, అలాగే దేవిచౌక్ లో ఉన్నటువంటి తాపీమేస్త్రి అందరికీ కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 నుండి రేట్లు కచ్చితంగా ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని అలాగే తాపీమేస్త్రీలు మా యొక్క పని విధానాన్ని మాకు అందజేయాలని ఎందువలనంటే దీనివలన మేము తీవ్రంగా నష్టపోతున్నాము కాబట్టి దయచేసి మా ఎలక్ట్రికల్ వర్క్ మాకు మాత్రమే ఇప్పించగలరని తద్వారా నూతన రేట్లు విధానాన్ని ప్రతి ఒక్క ఎలక్ట్రికల్ సోదరుడు ఆచరణలో పెట్టాలని ఇందుమూలంగా తెలియ జేశారు. అలాగే రాజమహేంద్రవరం చుట్టు పక్కల ప్రాంతాల నేటువంటి అన్ని ఏరియాలకు కూడా కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరుగును అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కాకి రవిబాబు, వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి గంగాచార్యులు, సెక్రటరీ జాయింట్ సెక్రెటరీ గోవాడ కొండబాబు, కమిటీ మెంబర్స్ ఊర్ల శ్రీరాములు,చల్ల వరప్రసాద్, ఎడ్ల శేఖర్, గూడూరి ఆదినారాయణ తదితరులు ఎలక్ట్రికల్ సోదరులు పాల్గొన్నారు.

## 11న కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాకు
# భవన నిర్మాణ కార్మికులు తరలిరండి

- ఇసుక,నిర్మాణరంగంలో ఉన్న మూడు ముడి సరుకులు అధిక ధరలు నియంత్రించాలి
- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలి
- యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం తూర్పుగోదావరి జిల్లా జనరల్ బాడీ సమావేశం బుధవారం ఉదయం రాజమహేంద్రవరంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక, నిర్మాణ రంగంలో ముడి సరుకులు అధిక ధర నియంత్రించాలని, బిల్డింగ్ నిర్మాణంలో సెస్ రూపంలో వసూలు చేస్తున్న నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని, సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలి తదితర డిమాండ్ల సాధనకై నవంబర్ 11వ తేదీ ఛలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రి, పెయింటర్లు, సెంట్రింగ్ మేస్త్రి, రాడ్ బెండర్స్, ఎలక్ట్రీషన్, మార్బుల్, టైల్స్, కార్పెంటర్స్, మట్టి పని చేయువారు తదితర 36 రంగాల వారు నవంబర్ 11వ తేదీ పనులు నిలుపుదల చేస్తే కలెక్టరేట్ తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జట్లు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, సిపిఐ నగర కార్యదర్శి వంగమూడి కొండలరావు, భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు వి మహేష్ బాబు ,ఆటో యూనియన్ నాయకులు రామచంద్రరావు, ఆది నారాయణ, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ లావణ్య, సీపీఐ క్వారీ కార్యదర్శి టి నాగేశ్వర్, జట్ల సంఘము అధికారబడి దేముడు బాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సెంటర్ ప్రభుత్వ కాలేజీలో
# టేకు దుంగలు వేలంపాట


### అటవీ శాఖ అధికారుల మధ్య చల్లా సత్యనారాయణ కైవాసం
### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం






**కొత్తూరు, విశ్వం వాయిస్ న్యూస్:**
మండల కొత్తూరు సెంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాత టేకు దుంగలను వేలం పాట పెట్టారు. ఈ వేలం పాటకు ఆరుగురు మాత్రమే డిపాజిట్లు కట్టి పాల్గొన్నారు. 10 సంవత్సరాల క్రితం నాటి టేకు దుంగ లను ఎత్తకెలకు వేలంపాట జరిగింది ప్రభుత్వం వారి పాటనుండి 500 మాత్రమే పెరిగి అక్కడ తో ఆగిపోయింది ఆర్మూర్ గ్రామానికి చెందిన చల్ల సత్యనారాయణ ఈ పాటను పాడి టేకు కలపను సొంతం చేసుకున్నారు. ఈ వేలం పాటకు అటవీశాఖ అధికారి కే రాంబాబు ఎస్ఓ రావులపాలెం వి సోమశేఖర రావు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కోనసీమ జిల్లా ఈ వేలం పాట కమిటీ సభ్యులుగా జే సత్య ప్రసాద్ రెవెన్యూ డిపార్ట్మెంట్ ఎస్ కృష్ణ ప్రిన్సిపాల్ కాలేజీ కమిటీ సభ్యులు గారపాటి త్రిమూర్తులు తదితర నాయకులు గ్రామస్తులు ఈ వేలం పాటకు హాజరయ్యారు.

# అనపర్తి నియోజకవర్గంలో పలువురిని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:**
అనపర్తి నియోజకవర్గంలో ఈరోజు పలువురిని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి . బిక్కవోలు మండలం పందలపాక గ్రామానికి చెందిన చిన్నం ఆంజనేయ రెడ్డి అబ్బాయి హరి నారాయణ రెడ్డి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి.వారి వెంట గ్రామశాఖ అధ్యక్షులు సత్తి హరిప్రసాద్ రెడ్డి, గొలుగూరి సత్యనారాయణ రెడ్డి(పెద్ద అబ్బు), కిలపర్తి సత్యనారాయణ, గండి వాసు, గొర్లపల్లి మల్లేష్, వంక శ్రీను, పడాల కృష్ణరెడ్డి, పాలచర్ల అబ్బు, కర్రి ఇష్రారెడ్డి, గొలుగూరి రమణా రెడ్డి, ధరణికోట ఏసు, రొంగల వెంకటేశ్వరరావు, పడాల అయ్యప్ప రెడ్డి, తమలంపూడి వెంకటరెడ్డి, తమలంపూడి దుర్గారెడ్డి, సోషల్ మీడియా రెడ్డి సత్తిరాజు, పడాల వీర్రాఘవ రెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి, కోసూరి శ్రీను(కొండ), కోసూరి దివాకర్, కోసూరి గణేష్, కోటిబాబు తదితరులు వైయస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు. పెదపూడి మండలం వెంద్ర గ్రామానికి చెందిన కోసూరి దుర్గాప్రసాద్ గారు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు. వారి వెంట సర్పంచ్ కోసూరి శ్రీనివాస్, వార్డు మెంబర్లు కార్యకర్తలు వైయస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు. పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామానికి చెందిన ద్వారంపూడి రెడ్డి బాబు గారు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు. వారి వెంట ద్వారంపూడి ప్రభాకర్ రెడ్డి (హంస), మండల వైస్ ప్రెసిడెంట్ ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు), ద్వారంపూడి విశ్వనాథరెడ్డి, ద్వారంపూడి వెంకన్న బాబు, ద్వారంపూడి భాస్కర్ రెడ్డి, సబ్బెళ్ళ వెంకటరెడ్డి, నల్లమిల్లి వినయ్ కుమార్ రెడ్డి తదితరులు వైయస్ఆ ర్సీపీ నాయకులు పాల్గొన్నారు. పెదపూడి మండలం గొల్లల మామిడాడ సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన కొవ్వూరి కొండారెడ్డి (చంటి రెడ్డి) గారు ఇటీవల మరణించారు. వారి



కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు. వారి వెంట ద్వారంపూడి ప్రభాకర్ రెడ్డి (హంస), మండల వైస్ ప్రెసిడెంట్ ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు), ద్వారంపూడి విశ్వనాథరెడ్డి, ద్వారంపూడి వెంకన్న బాబు, ద్వారంపూడి భాస్కర్ రెడ్డి, సబ్బెళ్ళ వెంకటరెడ్డి, నల్లమిల్లి వినయ్ కుమార్ రెడ్డి తదితరులు వైయస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు. పెదపూడి మండలం గొల్లల మామిడాడ పాటిమీద గ్రామానికి చెందిన మేడపాటి గంగరాజు గారు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు. వారి వెంట ఎంపీటీసీ కర్రి వీర్రెడ్డి, మేడపాటి చిన్న దొర, కర్రి సుబ్బిరెడ్డి, మేడపాటి గంగిరెడ్డి, చింత శ్రీనివాస్ రెడ్డి తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# సినీ వాయిస్

# మాళవిక.. వ్హాట్ గ్లామర్ షో



తెలుగు సినిమా రంగంలో కొద్ది సమయంలోనే విశేషమైన గుర్తింపును సొంతం చేసుకున్న హీరోయిన్లలో మాళవిక శర్మ ఒకరు. 2018లో వచ్చిన 'నేల టికెట్' అనే చిత్రం ద్వారా ఈ అమ్మడు నటిగా పరిచయమైంది. కానీ, ఈ చిత్రం ఆశించిన రీతిలో సక్సెస్ కాలేదు. ఈ క్రమంలోనే రామ్ నటించిన 'రెడ్' మూవీలో హీరోయిన్‌గా చేసింది. ఈ చిత్రంతో ఆమె మొదటి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. టాలీవుల్‌లోకి ఎంట్రీ ఇచ్చిన కొత్తలోనే మాళవిక శర్మ మంచి క్రేజ్ తెచ్చుకున్నా వరుసగా సినిమాలు మాత్రం చేయలేకపోయింది. కానీ, తమిళంలోకి ఎంట్రీ ఇచ్చి అక్కడ వరుస ప్రాజెక్టులతో బిజీ అయిపోయింది. ఇలా ఇప్పటికే తమిళంలో 'కాఫీ విత్ కాదల్', తెలుగులో గోపీచంద్‌తో 'భీమా', సుధీర్ బాబుతో 'హరోం హర' మూవీలు చేసింది. కానీ, ఇవేమీ ఆమెకు సక్సెస్‌ను మాత్రం అందించలేకపోయాయి. కొంత కాలంగా వరుసగా సినిమాలు చేస్తూ సత్తా చాటుతోన్నప్పటికీ మాళవిక శర్మ కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడపడం లేదు. దీంతో ఆమెకు ఆఫర్లు సన్నగిల్లాయి. అయితేనేం ఈ అమ్మడు సోషల్ మీడియాలో సైతం యమ యాక్టివ్‌గానే ఉంటోంది. ఇందులో సుదీర్ఘ కాలంగా సందడి చేస్తోన్న ఈ ముద్దుగుమ్మ ఎప్పటికప్పుడు తన సినిమా విశేషాలతో పాటు వ్యక్తిగత వివరాలను ఫాలోవర్లతో పంచుకుంటోంది. హీరోయిన్ మాళవిక శర్మ సోషల్ మీడియాలో సుదీర్ఘ కాలంగా హడావిడి చేస్తూనే ఉంటోంది. మరీ ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఈ చిన్నది ఆఫర్లు తగ్గిపోవడంతో దీని ద్వారానే ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తోంది. ఇందులో భాగంగానే గ్లామర్ ట్రీట్ ఇస్తోంది. అలా తరచూ ఘాటు ఫొటోలు, వీడియోలను షేర్ చేస్తోంది. తద్వారా మాళవిక శర్మ రేంజ్ మరింతగా పెరిగిపోతూనే ఉంటోంది. టాలీవుడ్ యంగ్ హీరోయిన్ మాళవిక శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ క్రేజీ ఫొటోను షేర్ చేసింది. ఇందులో ఆమె వైట్ కలర్ డిజైనర్ డ్రెస్‌లో స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. దీంతో ఆమె షేర్ చేసిన ఈ ఫొటోకు నెటిజన్ల నుంచి భారీ స్థాయిలో స్పందన దక్కుతోంది.



## యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో నారా రోహిత్ !


బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న తాజా చిత్రం "భైరవం". విజయ్ కనకమేడల దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇటీవలే ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించిన మేకర్స్.. బెల్లంకొండ శ్రీనివాస్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేసారు. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మరో హీరో నారా రోహిత్ ఫస్ట్ లుక్ ను తాజాగా రివీల్ చేశారు. 'భైరవం' నుంచి సాయి శ్రీనివాస్ ను రస్టిక్ లుక్‌లో చూపించిన చిత్ర బృందం.. ఇప్పుడు నారా రోహిత్ ను ఫెరోషియస్ లుక్‌లో ప్రెజెంట్ చేసారు. టెంపుల్ బ్యాక్ డ్రాప్ లో యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో కనిపించి రోహిత్ సర్ప్రైజ్ చేసాడు. ఒకరిని కత్తితో పొడుస్తూ, మరొక చేతిలో ఆయుధం పట్టుకొని.. అగ్ని జ్వాలల మధ్య ఇంటెన్స్ గా చూస్తూ నిలబడి ఉన్నాడు. సినిమాలో రోహిత్ పాత్ర ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతుందో ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని బట్టి అర్థమవుతోంది.

## స్టార్ హీరోలతో మల్టీస్టారర్ చాలా ఈజీ..!



తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ గురించి ప్రస్తుతం దేశ వ్యాప్తంగా చర్చ మారుమ్రోగుతోంది. ఖైదీ, విక్రమ్, లియో ఇలా దేనికి అదే అన్నట్లుగా విభిన్నమైన సూపర్ హిట్స్ ను సొంతం చేసుకున్న లోకేష్ కనరాజ్ ప్రస్తుతం సూపర్ స్టార్ రజనీకాంత్‌తో 'కూలీ' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. రజనీకాంత్ ఫ్యాన్స్‌తో పాటు ప్రతి ఒక్కరిలోనూ కూలీ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ఇప్పటి వరకు లోకేష్ నుంచి వచ్చిన సినిమాల మాదిరిగానే చాలా విభిన్నమైన కాన్సెప్ట్‌తో సినిమా ఉంటుందని అంటున్నారు. ఈ సినిమాలో నాగార్జున, ఉపేంద్రతో పాటు పలువురు ప్రముఖ స్టార్స్ కనిపించబోతు న్నారు. శృతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తున్న కూలీ సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చేసింది. వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న కూలీ గురించిన విషయాలను దర్శకుడు లోకేష్ కనగరాజ్ తాజా ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. 9 గంటలకు షూటింగ్ అంటే రజనీ సర్ ఉదయం 7 గంటల వరకు సెట్స్‌లో ఉండేవారు. కాస్త ఆలస్యం అయినా పర్వాలేదు సర్ అంటూ తన వల్ల ఏ ఒక్కరు ఇబ్బందికి గురి కాకూడదని అనేవారు. కమల్ సర్, విజయ్ సర్ సైతం టైమ్‌ను బాగా పాటించేవారు. వారు షూటింగ్ కు ఎప్పుడూ లేట్‌గా వచ్చిందే లేదు. ట్రాఫిక్ జామ్ వల్ల ఆలస్యం అవుతుందేమో అనే ఉద్దేశ్యంతో ముందుగానే స్టార్ట్ అయ్యేవారు. అలాంటి గొప్ప వ్యక్తులతో సినిమాలు చేయడం చాలా బాగుంటుంది అన్నాడు. అంతే కాకుండా సినిమా కోసం స్క్రిప్ట్ గురించి ఏ సలహా ఇచ్చినా దాన్ని సమర్థిస్తారు.

## తలా ఫర్ ఏ రీజన్.. ట్రంప్‌తో కలిసి గోల్ఫ్ ఆడిన ధోనీ




అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు తీసుకొనున్నారు. ఆయన అమెరికా అధ్యక్షుడు కావడం ఇది రెండో సారి. 2017లో తొలిసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కాగా, ఈ నేపథ్యంలో ట్రంప్‌కు దేశాధినేతల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు సోషల్ మీడియా వేదికగా ఆయన అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. అయితే ఈ సందర్భంలో ట్రంప్‌కు సంబంధించిన ఒక పాత వీడియో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో ట్రంప్‌తో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కూడా ఉండటం విశేషం. నేషనల్ గోల్ఫ్ క్లబ్‌లో ఇద్దరు కలిసి గోల్ఫ్ ఆడారు. గతేడాది ఈ సంఘటన జరిగింది. యూఎస్ ఓపెన్ టోర్నమెంట్‌ను చూడటానికి అమెరికాకు వెళ్లిన ధోనీ ట్రంప్‌తో కలిసి గోల్ఫ్ ఆడారు. అనంతరం ఆయనతో ధోనీ సరదాగా ముచ్చటించి ఫొటోలు కూడా దిగారు. దీనికి సంబధించిన ఫొటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. వీటికి ధోనీ అభిమానులు 'తలా ఫర్ ఏ రీజన్' అంటూ కామెంట్లు చేస్తున్నారు.కాగా, 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ ప్రస్తుతం ఐపీఎల్‌లో మాత్రమే పోటీ క్రికెట్ ఆడుతున్నాడు. ఇటీవల చెన్నై సూపర్ కింగ్స్ ప్రకటించిన రిటైన్డ్ లిస్ట్‌లో ధోనీ కూడా ఉన్నాడు. 43 ఏళ్ల ధోనీ అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా రిటైన్ అయ్యాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. గత అయిదేళ్ల క్యాలెండ్ ఇయర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో ఏ ఫార్మాట్‌లోనూ తుదిజట్టులో చోటు దక్కించుకోకపోవడం, సెంట్రల్ కాంట్రాక్ట్ లేకపోవడంతో ధోనీని సీఎస్కే అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా అట్టిపెట్టుకుంది. ఇక ధోనీతో పాటు రుతురాజ్ గైక్వాడ్, మతీషా పతిరనా, శివమ్ దూబె, రవీంద్ర జడేజాలను చెన్నై ఫ్రాంచైజీ రిటైన్ చేసుకుంది. కెప్టెన్ రుతురాజ్, ఆల్‌రౌండర్ జడేజాను రూ.18 కోట్లకు, పతిరనా రూ.13 కోట్లకు, దూబె రూ.12 కోట్లకు, ధోనీని రూ.4 కోట్లకు అట్టిపెట్టుకుంది. తన పర్స్ వ్యాల్యూలో సీఎస్కే రూ.65 కోట్లు రిటెన్షన్‌కు ఖర్చు పెట్టి రూ.55 కోట్లు మిగుల్చుకుంది. కాగా, ఈ మొత్తంతో సీఎస్కే మెగా వేలంలో 20 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంది.

## వివిధ రెవిన్యూ అంశాలపై ప్రగతి కనబరిచేందుకు

# అధికారులు తగు చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్





**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ భావన ఇతర అధికారులతో కలిసి.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి తిసుకున్న చర్యలు, నగర వనం, స్మశాన వాటికలు డంపింగ్ యార్డ్స్, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పను లు, ఉపాధ్యాయ, పట్ట భద్రులు ఎమ్మెల్సీ, సాగు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. క్షేత్రస్థాయి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. జిల్లాలో త్వరలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలు, ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటర్ల నమోదు, జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల కోడ్ అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో రెవెన్యూ విషయాలపై అందిన అర్జీలపై శ్రద్ధ వహించి అర్జీదారులకు శాశ్వత పరిష్కారం అందించాలన్నారు. నగర వనం, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు ఏర్పాటుకు ప్రభుత్వ భూముల గుర్తింపు, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి కనబరచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన దీపం-2 పథకం అర్హతలపై లబ్ధిదారుల విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీమణి, ఎన్‌హెచ్ఏఐ పీడీ బెనర్జీ, ఏపీఐఐసీ జెడ్ఎం ఏ.రమణారెడ్డి, రోడ్డు భవనాలు, ఇరిగేషన్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూబీఎఫ్ టైటిల్ నెగ్గిన మన్‌దీప్



భారత ప్రొఫెషనల్ బాక్సర్ మన్‌దీప్ జాంగ్రా ప్రపంచ వేదికపై విజేతగా నిలిచాడు. ప్రపంచ బాక్సింగ్ సమాఖ్య (డబ్ల్యూబీఎఫ్) నిర్వహించిన వరల్డ్ సూపర్ ఫెదర్ వెయిట్‌లో ఛాంపియన్‌గా నిలిచాడు. 31 ఏళ్ల ఈ హర్యానా స్టార్ తన పంచ్‌లతో ప్రత్యర్థిని చిత్తు చేశాడు. ఫైనల్‌లో బ్రిటన్ బాక్సర్ కానర్ మెకంతోష్‌ను మట్టికరిపించాడు. టైటిల్ పోరు ఆరంభం నుంచి పవర్‌ఫుల్ పంచ్‌లతో ప్రత్యర్థిపై మనదీప్ విరుచుకుపడ్డాడు. పది రౌండ్లలో ఏ రౌండ్‌లోనూ బ్రిటన్ బాక్సర్‌కు అవకాశమే ఇవ్వలేదు. మన్‌దీప్ ధాటికి మెకంతోష్ ప్రతిఘటించలేకపోయాడు. కాగా, ఈ క్రమంలో మన్‌దీప్ అమెచ్యూర్ సర్క్యూట్‌లో 11వ విజయాన్ని అందుకున్నాడు.

## గవాస్కర్ చెప్పింది కరెక్టే.. కెప్టెన్‌గా రోహిత్ వద్దు- అతనే ముద్దు!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గురించి దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ చేసిన సంచలన వ్యాఖ్యలను మాజీ ప్లేయర్ ఆకాశ్ చోప్రా సమర్థించాడు. గవాస్కర్ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పులేదని అభిప్రాయపడ్డాడు. రోహిత్‌ను తప్పించి వైస్ కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రాకు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత జట్టు సారథి బాధ్యతలు కట్టబెట్టడం సరైనేదే అని అన్నాడు. అసలు సునీల్ గవాస్కర్ ఏమన్నాడంటే.. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో జరగనున్న అయిదు టెస్టు సిరీస్‌లో పెర్త్ వేదికగా జరిగే తొలి టెస్టుకు రోహిత్ ఆడటం అనుమానమే అని వార్తలు వస్తున్నాయి. న్యూజిలాండ్ చేతిలో వైట్ వాష్‌కు గురైన అనంతరం జరిగిన మీడియా సమావేశంలో రోహిత్ కూడా దీని గురించి స్పందించాడు. పెర్త్ టెస్టుకు



గైర్హాజరీపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని, దాని గురించి ఆలోచిస్తున్నట్లు రోహిత్ తెలిపాడు. వ్యక్తిగత కారణాలతో రోహిత్ తొలి టెస్టుకు దూరమవ్వాలని భావిస్తున్నాడు. తన భార్య రితికా సజ్దేహ్ రెండో బిడ్డకు జన్మనివ్వనున్న నేపథ్యంలో కుటుంబంతో ఉండాలని హిట్‌మ్యాన్ ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే వ్యక్తిగత కారణాలతో తొలి టెస్టుకు గైర్హాజరైతే, మిగిలిన నాలుగు టెస్టులకు రోహిత్ కేవలం ఆటగాడిగా జట్టులో కొనసాగాలని గవాస్కర్ అన్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ మొత్తానికి బుమ్రానే సారథిగా నియమించాలని తెలిపాడు. కాగా, గవాస్కర్ వ్యాఖ్యలపై తాజాగా ఆకాశ్ చోప్రా స్పందించాడు. గవాస్కర్ చెప్పింది సరైనదే అని అన్నాడు. "వ్యక్తిగత కారణాలతో రోహిత్ ఆస్ట్రేలియాకు ఎప్పుడు వస్తాడో తెలియదు. గవాస్కర్ చెప్పింది కరెక్టే. సిరీస్ ఆరంభానికి కెప్టెన్ అందుబాటులో లేకపోతే, సిరీస్ మొత్తానికి అతన్ని కెప్టెన్‌గా చేయొద్దు. వైస్ కెప్టెన్‌ను కెప్టెన్‌గా నియమించాలి. ఆ తర్వాత రోహిత్ ఆటగాడిగా కొనసాగాలి. పెద్దసిరీస్ ఆరంభానికి కెప్టెన్ గైర్హాజరీ సరైనది కాదు. కాబట్టి సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యల్లో తప్పేమి లేదు" అని ఆకాశ్ చోప్రా అన్నాడు.

**ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్**

నవంబర్ 22-26: తొలి టెస్టు- పెర్త్, డిసెంబర్ 06-10: రెండో టెస్టు- అడిలైడ్, డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్, డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్, జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ .

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarweedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com